ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
కొత్తమార్పులు గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
విడిచిపుచ్చకుండా ప్రతివారము చదవండి

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం : 50 సంచిక 50

301687

మంగళవారం 21-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఐదేళ్లవ్యవధిలో భారత్‌కు 50 కోట్లడాలర్ల సైనిక సహాయం మాత్రమే

అమెరిక, బ్రిటన్ ఇతరకామన్వెల్తుదేశాల నిర్ణయం? న్యూయార్క్‌టైమ్స్ కథనం

తక్కిన దేశాలు ఎంత ఇస్తే అంతే తానూ ఇస్తాననే షరతుకు వాషింగ్టన్ స్వస్తి చెప్పినట్లే

వాషింగ్టన్, మే 20 :

వచ్చే ఐదేళ్లలో భారతదేశానికి సైనిక సహాయంక్రింద అమెరికా, బ్రిటన్, ఇతర కామన్‌వెల్తు రాజ్యాలు 50 కోట్ల డాలర్లు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాయని ఢిల్లీలోని విశ్వనీయమైన అమెరికన్ వర్గాలద్వారా తెలుస్తున్నట్లు న్యూయార్క్‌టైమ్సు నిన్న కొన్ని వార్తలు ప్రకటించింది,

ఇందులో బ్రిటన్, తదితర కామన్‌వెల్తు రాజ్యాలు ఎంత సహాయంచేస్తే, తాను అంత సహాయం చెయ్యడానికి అమెరికా సిద్ధంగా వున్నట్లు ఈ పత్రిక వ్రాసిందిగాని వాషింగ్టన్‌లోని అభిజ్ఞవర్గాలవారు ఈ షరతు ఇక్కడ లేదంటున్నారు. కామన్‌వెల్తు దేశాలు, బ్రిటను కలిసి ఎంత సహాయంఇస్తే అంత సహాయాన్నే తాను సమకూరుస్తానని అమెరికాపట్టుపట్టదని ఆరాజ్యాలు ఇచ్చే సహాయంలో ముడిలేకుండానే అమెరికా తాను సమకూర్చ దలచుకున్న సహాయాన్ని సమకూరుస్తుందనిగూడా ఈ వర్గాలవారు చెబుతున్నారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి వాషింగ్టన్‌లో ఈ సహాయం విషయమై అధికారులతో జరిపిన సంతానాలు ఫలంగా అమెరికా ప్రభుత్వం వైఖరిలో ఈ మార్పువచ్చిందని, అటు ఇంటిషరతను పెట్టకుండా తన బడ్జెట్ ఆధారాలను దృష్టిలో పెట్టుకొని, తాను సాధ్యమగల సహాయాన్నంతా చేయాలన్న నిర్ణయానికి వచ్చిందనిగూడా వీరు చెబుతున్నారు.

అంతేగాక ఈ సహాయం మొత్తం ఎంత వుంటుందనిగూడా లెక్కవేయడం తగదని గూడా వీరు చెబుతున్నారు. కారణం—ఈ సహాయం ఎక్కువభాగాలు పరికరాల రూపంలో జరుగుతుంది. వాటి మామూలు ధరలకన్నా ఎక్కువధరకు అమెరికా వాటిని సంపరా చేస్తుంది. అందువల్ల ఇక్కడ ఎంతడబ్బు ఇస్తున్నట్లు అన్న ప్రశ్నలేదు. ఎంతసరకు సరఫరా చేయబడుతుంది అన్నదే ప్రశ్నం అని గూడా ఈ వర్గాలవారు చెబుతున్నారు.

28 వేలు కిష్టత్తుచేసే 20 బంగారు కడ్డీలు

ఎక్సైజుశాఖ స్వాధీనం

సేలం, మే 20 : మే 18 వ తేదీ ఉదయము సేలం చేరుకున్న ఒకరైలు ప్రయాణీకునివద్దనుండి ఎక్సైజు అధికారులు రు 28,000 ఖరీదుచేసే 20 బంగారు కడ్డీలను స్వాధీనంచేసుకున్నారు. వాటి బరువు ను రు 10 తులాలు. నేరస్థుడు వాటిని వస్త్రంలోచుట్టి దానిని బెల్టుగా పెట్టుకున్నాడు. అతనిని అరెస్టుచేసి సువర్ణనియంత్రణ ఉత్తర్వు కింద కేసు పెట్టారు. దర్యాప్తులను సాగిస్తున్నారు.

పార్లమెంట్ ఉపఎన్నిక జరిగిన అమ్రోహా నియోజకవర్గంలో ఉదారక్ తృపలానీ స్వయంగా ప్రచారం చేసుకుంటున్నప్పటి చిత్రం.

తెలంగాణాలో కాంగ్రెస్ అధ్యక్షుని జైత్రయాత్ర

కేంద్ర రక్షణ ఉత్పత్తిమంత్రితో కలిసి పదిరోజుల పర్యటన సమాప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20 : కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్ర రక్షణ వుత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారల పదిరోజుల తెలంగాణాజిల్లాల పర్యటన నేడు పూర్తిఅయినది. ఈనెల 10 వ తేదీన రాజధాని నగరము హైదరాబాద్‌లోను, 16వ తేదీన సికింద్రాబాద్‌లో జరిగిన సభలలోను పాల్గొనడము మినహా మిగతా 8 రోజులు తెలంగాణా జిల్లాల్లో నాయకులు పర్యటించారు. 11 వ తేదీన మెదకుజిల్లా సదాశివపేటలో ప్రారంభమైన ఈ జైత్రయాత్ర నేటి ఉదయం కరీంనగర్ జిల్లా సంగారంగ్రామంలో జరిగిన సభతో అంతమైంది.

వాయకులు నేటి ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. దాదాపు వెయ్యి మైళ్లకుపైగా జరిగిన ఈ జైత్రయాత్రలో కాంగ్రెసు అధ్యక్షుని ఉజ్జ్వల సందేశాన్ని వినడానికి ప్రజలు, ముఖ్యంగా పేదప్రజానీకము లక్షోపలక్షలు వివిధ ప్రదేశాలలో సభలకు హాజరైనారు.

ప్రధాని నెహ్రూమా మినహాయించితే మరే ఇతర నాయకునికి ఇంతటి అఖండ సన్మానము, స్వాగత సత్కారము జరుగలేదని ఎందరో అన్నారు. గుడిపెలోవుట్టి గొప్ప పదవిని కాంగ్రెసు అధ్యక్షపీఠాన్ని అధిష్టించిన ప్రథమ హరిజన నాయకుడు శ్రీ సంజీవయ్య పదవి వున్నా, లేకపోయినా ప్రజల మనిషేనవేది ఈ పర్యటనలో మరొకమారు రుజువైనది ఆయా ప్రదేశాలలో సభలను, ఊరేగింపులను నిర్వహించిన కార్యకర్తలు, నాయకులు. కాంగ్రెసు సంఘాలు ఈ అపూర్వ ప్రజాపరిరంభానికి ఆశ్చర్యపోయారంటే ప్రజాపెల్లువ ఎంత ఉధృతముగా వున్నదో స్పష్టమవుతున్నది. ఈ అఖండ సన్మానానికి ఆదరాభిమానాలకు అవ్యాజప్రేమకు ముగ్ధుడైన శ్రీ సంజీవయ్య ఇదంతా తన గొప్పతనం కని భావించే అహంకారినిగాదని, ఇది మహజాతీయసంస్థ కాంగ్రెసుపై ప్రజలకు గల ప్రగాఢ విశ్వాసానికి చిహ్నమని భావిస్తున్నానని వినమ్రుడై, మకిలిత హస్తుడై ప్రకటించి నప్పుడు అన్నిచోట్ల అసంఖ్యాక ప్రజానీకము ఆయన ఆలుకువకు సభలకు దేశభక్తికి నమోవాకాలు పలికారు.

ఇంతటి ప్రజాదరణానికి తమ కృతజ్ఞతా తెలుపుకోడానికి ఒకే ఒకమార్గ మున్నదని, అది తమ యావజ్జీవన పర్యంతము ప్రజలకు సేవచేయడానికి మరొక మారు అంకితము కావడమేనని శ్రీ సంజీవయ్య అన్నప్పుడుకూడా లక్షలాదిజనము హర్షధ్వానాలు గావించారు.

శ్రీ సంజీవయ్య, రఘురామయ్యగారల వెంట తెలంగాణాజిల్లాల పర్యటనలో కొనిరోజు ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు, కోట పున్నయ్యగారలు పాల్గొన్నారు. మరొక కార్యదర్శి శ్రీ చొక్కారావు ఆదిలాబాద్, కరీంనగర్‌జిల్లా పర్యటనలో పాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీ వల్లూరు బసవరాజు, శ్రీ పెమ్మరాజు వెంకట—పుగారలు పర్యటన మొత్తము నాయకులవెంట వున్నారు.

ఇంజనీరింగ్ పరిశోధన కేంద్రం

బెంగుళూరు మే 20: ప్రసిద్ధ ఇంజనీరు రాజనీతిజ్ఞుడు శ్రీ శ్రీ డా॥ ఎం. విశ్వేశ్వరయ్య జన్మస్థలంలో, ఇంజనీరింగ్‌లో ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పి, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును ప్రారంభించ దలచినట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప గతరాత్రి యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు. ఇక్కడికి 40 మైళ్లలోని నందికొండల వద్ద పరిశోధనా కేంద్రము ఏర్పాటు చేయబడుతుంది. భారత్‌లోనేగాక విదేశాల విద్యార్థులు ఈ కేంద్రంవల్ల ప్రయోజనాన్ని పొందవచ్చు ఈ కేంద్రం స్థాపనకు సహాయం చేయవలసిందిగా అన్నిరాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

శ్రీ విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ న్యూజియం సొసైటీ భవనానికి శ్రీ నిజలింగప్ప శంకుస్థాపనచేశారు. (స్వ. వి.)

దొంగనోట్ల కేసు:

నేరస్థులను సెషన్సుకు పంపుతూ ఉత్తర్వు

మద్రాసు, మే 20:

అంతరరాష్ట్ర వందరూపాయల దొంగనోట్ల కేసులో 8 వ రాజధాని మాజిస్ట్రేటు శ్రీ కోనార్ నేడు నేరస్థులు 18 మందిని సెషన్స్ విచారణకు పంపుతూ ఉత్తర్వు చేశారు.

నేరస్థులు: (1) రాజమాణిక్యప్ప (2) సుందరేశంచెట్టియార్ (3) టి. ఆర్. వి కృష్ణస్వామి (4) తంగవేలుచెట్టి (5) కరీం (6) సుబాన్ (7) సోమిరెడ్డి (8) బాబునాయుడు (9) నరసింహులుచెట్టి (10) శ్రీరాములు (11) సి. కృష్ణమూర్తి (12) ధర్మకృష్ణన్ (13) వీరరాఘవులు (14) పెరుమాళ్ (15) రాఘవరావు (16) బాలచిన్నరెడ్డి (17) కృష్ణవేణుమ్నాల్ (18) రాజగోపాల్.

ఐ. పి. సి. శక్షన్ 1 0 (బి) కరెన్సీ నోట్లు, ముద్రించుటకు కుట్ర) 489 (ఎ) (బి) (సి) (దొంగనోట్ల ముద్రణ, ముద్రణా పరికరాలు వుంచుకొనుట, వాని చలామణికి యత్నించుట) క్రింద నేరస్థులపై విచారించదగిన కేసు వుందని మాజిస్ట్రేటు అన్నారు.

1960–62 సంవత్సరాల మధ్య వీరు కట్టవన్ని, దొంగనోట్లను ముద్రించేటట్టు నేరస్థులపై నేరారోపణ చేయబడింది.

ప్రాసిక్యూషన్‌వారు 150 మంది సాక్షులను పేర్కొన్నారుగాని 46 గురి వకీలు మాత్రము జరిగింది. ఈ 46 గురిలో అప్రూవర్లు ముగ్గురుకూడా వున్నారు.

అంతరిక్షంలో 22 సార్లు భూ ప్రదక్షిణంచేసి భువికి దిగిరాగానే వనిఫిక్‌లోని అమెరికన్ విమానవాహక నౌక కీయర్‌సార్జ్‌నుంచి భార్యతో టెలిఫోన్‌లో మాట్లాడుతున్న వ్యోమగామి మేజర్‌గార్డన్ కూపర్.

రైతులకు సామగ్రి సరిగా అందుబాటుగాక

దీక్షతో పనిచేయండి దేశం శక్తి మీపైన ఆధారపడివుంది

వ్యవసాయరంగంలో అవ్యవస్థ

రాష్ట్రాలలో సాగుతున్న కార్యకలాపాలపై ఉన్నతస్థాయి బృందాల పరిశీలన

సమాజ వికాస కార్యక్రమాలు దాదాపు విఫలమైనట్లేనని ప్రాథమిక నివేదిక

న్యూఢిల్లీ, మే 20 : రైతులకు సంబంధించినంతవరకు రాష్ట్రాలలో ఏ ఒక్క ప్రభుత్వశాఖ సరిగ్గా పని చేయడంలేదు. ప్రభుత్వశాఖలకు, రైతుల సమస్యలకు సంబంధించివున్న వ్యవస్థలకు మధ్య పొంతనలేదు. ఎరువులుగాని, పరపతి సహాయంగాని, విత్తులుగాని, ఆఖరికి పంటలకు నీళ్లుగాని—ఏవీ రైతుకు సకాలంలో అందడంలేదు—అని ప్రణాళికా సంఘము, కేంద్ర ఆహార శాఖవారు కలిసి వివిధ రాష్ట్రాలకు వ్యవసాయ ఉత్పత్తి సమస్యల పరిశీలనార్థం పంపించిన నిపుణుల బృందాలవారు తమ ప్రాథమిక నివేదికలలో వెల్లడి చేశారు

ఈ ఉన్నతస్థాయి కేంద్రం బృందాలవారు ఇంతవరకు ఆంధ్ర, మద్రాసు, ఒరిస్సా, పంజాబు, అస్సాంరాష్ట్రాలలో పర్యటించారు. మిగిలిన రాష్ట్రాలలోగూడ వీరి పర్యటన పూర్తి అయ్యేనాటికి ఇంకా కొన్నివారాలు పడుతుంది. ఇప్పుడు తాము రాష్ట్రాలలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న పనులలో చూపించిన లోపాలను సర్దుబాటుచేసి తగిన కృషి జరగడానికి ముందు పనులు విస్తృతంగా చేపట్టి, వాటిని అమలు జరపవలసిన పక్షంలో తమ ఈ పర్యటన వృథాకావడం జరుగుతుందని, అందువల్ల కేంద్ర, రాష్ట్రస్థాయిలలోను అధికారులు అప్రమత్తులై వ్యవహరించవలసివుంటుందని గూడా వారు తమ ఈ ప్రాథమిక నివేదికలో హెచ్చరించారు.

ప్రణాళికాసంఘం వారి సూచనను అనుసరించి ఈ బృందాలు ఏర్పాటుచేయబడినాయి. దేశంలో వ్యవసాయరంగం ముందుకొండిగా పని చేస్తూ వుండటాన్నిగూర్చి ఆందోళన చెంది, వారు ఈ బృందాలను అన్న రాష్ట్రాలకు పంపాలని యోచనచేసినప్పుడు కేంద్ర వ్యవసాయశాఖ వారు పెదిమవిరిచారు. ఆఖరికి ప్రణాళికాసంఘం పట్టు మర్యాద కొద్దీ ఆమోదించారు. ఈ బృందాలలో ప్రణాళికా సంఘం ప్రతినిధులేగాక, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ప్రతినిధులు, సమాజవికాస శాఖ ప్రతినిధులు గూడా వున్నారు. వారి పర్యటన సఫలతంగా రాష్ట్రాలలో వ్యవసాయ రంగంలో పరిస్థితులు ఉత్సాహజనకం లేవని, ఆందోళనకు కారణంగా వున్నాయని తేలింది. వ్యవసాయ వృద్ధికి సంబంధించిన ప్రయోజనకు, నాటికి అమలుకు సంబంధించిన పనులకు ఎంతో అంతరమూ, వ్యత్యాసమూ వున్నట్లు తేలింది.

వ్యవసాయోత్పత్తిపై ఎంతగానో ప్రభావాన్ని చూపించవలసిన సమాజవికాస కార్యక్రమాలు దాదాపు ఆ పనిలో విఫలమై నట్లేనని వీరి ప్రాథమిక నివేదికను తెల్పుతున్నాయి. రైతులకు అన్నివిధాలా సహాయం చేసేందుకు, రైతాంగానికి వారివిషయంలో నాయకత్వాన్ని చేకూర్చేందుకు ఈ కార్యక్రమం అమలు జరుపబడుతున్నది. ఈ రెండు లక్ష్యాలు ఈ కార్యక్రమం సాధించలేక విఫలమైంది.

రైతులకు సరిపడిన సమకూర్చే విషయంలో గూడా పనులు ఇంకా లోపభూయిష్టంగానే జరుగుతున్నాయి. సన్నకారు రైతాంగం ఇంకా వడ్డీ వ్యాపారులమీదనే ఆధారపడవలసి వస్తున్నది. (ఐ. పి. ఐ.)

క్రుశ్చేవ్‌కు చైనా ఎసరు?

బౌల్స్ కథనం

వాషింగ్టన్, మే 19 : సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను వెళ్లగొట్టి, చైనాకు భారీగా ఆర్థిక సహాయం చేయగల సోవియెట్ ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకై చైనా కమ్యూనిస్టులు యత్నిస్తున్నారనే అభిప్రాయాన్ని భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితుడైన శ్రీ చెస్టర్ బౌల్స్ నేడిక్కడ పేర్కొన్నారు. అయితే తమ పొరుగున చైనా మహాశక్తి నంతిమ్మనదిగా విలవడం రష్యనులకు సుతరాయూ ఇష్టంలేదనుకూడా ఆయన అన్నారు.

చైనాకు రష్యనుంచి ఆశించిన సహాయం రకపోతే ఆగ్నేయాసియాలోకి చొచ్చుకు పోగలరనే అభిప్రాయాన్నికూడా శ్రీ బౌల్ ఒక గోష్ఠిలో వ్యక్తం చేశారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం: విదేశీస్థావరాల తొలగింపు

ఆఫ్రికా అధినాయకసమావేశానికి విదేశాంగమంత్రుల సిఫార్సులు

అడిస్ అబాబా, మే 19 :

ఆఫ్రికాలో అణ్వస్త్రపరీక్షలను నిషేధించాలని, విదేశీ స్థావరాలను తొలగించాలని, మ్యూనిషియా, కాసాబ్లాంకా వంటికూటములను రద్దుచేయాలని నేడిచ్చట ఆఫ్రికన్ విదేశాంగ మంత్రుల సమావేశంతాలూకుసంఘం ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

అఖిలఆఫ్రికా స్వతంత్రరాజ్యాల సమాఖ్యకు వ్యవస్థాన్ని రచించటానికి ఆఫ్రికన్ రాజ్యాల అధినాయక సమావేశం ఈ వారంలో ఇచట జరుగనున్నది. ఆ సమావేశానికి మార్గదర్శకంగా సిఫార్సులనుచేస్తూ కమిటీ ఒక నివేదికను తయారుచేసింది. ఈ నివేదికను 'సారధ్య సూత్రాలు'గా ఎథియోపియా ముందుంచి వ్యవస్థాపనకు జత చేరుస్తారు ఎథియోపియా మసాయిదా వప్పందాన్ని ఆమోదించ వలసిందిగా రాజ్యాధినేతలకు సిఫార్సు చేయటానికి నిన్న మంత్రులు అంగీకరించారు. ఆఫ్రికా సమిష్టివిధాన నెలకొల్పటంవంటి కొన్ని సమస్యల పరిష్కారానికి నిపుణుల సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా మంత్రులు సిఫార్సు చేయనున్నారు.

వలసరాజ్యాల దాస్యవిముక్తి, వర్ణవివక్షతా నిర్మూలన, ప్రపంచ నిరాయుధీకరణకు సంబంధించిన అంశాలపై నేడు విదేశ మంత్రులసభ తీర్మానం చేసింది. ఈ సిఫార్సులు చాలా మర్యాదగా, సంతృప్తికరంగా ఉన్నట్లు సమితిలోని గినీ రాయబారి, శ్రీ డైయల్లోపెల్ప్ పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

దక్షిణాఫ్రికాలో నెల్సాలకు సైనికశిక్షణ సమస్యలను కల్పించాలని ఆఫ్రికాప్రజల స్వతంత్రోద్యమానికి ఆర్థికసహాయం చేసేందుకు నిధిని నెలకొల్పాలని పాన్—ఆఫ్రికన్ కాంగ్రెసు నాయకుడు, శ్రీ డిసిలిమేక్ విదేశాంగ మంత్రులసభను కోరారు. భద్రతామండలికి ఆఫ్రికా విదేశాంగ మంత్రుల ప్రతినిధివర్గాన్ని పంపాలని వారు కోరారు.

ఆఫ్రికా స్వాతంత్ర్య నిధిని ఆయుధాలకొనుగోలుకు వినియోగించే సమస్యపై నిన్న ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సభలో తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి. ప్రస్తుతం రాజ్యాల నిధి ఆయుధాల కొనుగోలుకు ఉపయోగించటాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. నిధిపై పర్యవేక్షణ ఉండాలని ఈ రాజ్యాలు కోరాయి. ఈ సూచనను పశ్చిమరాజ్యాల జాతీయ వాయకులు తోసిపుచ్చారు.

ఉపరాష్ట్రపతికి అకాడమీ ప్రచురణల బహూకరణ

హైదరాబాద్, మే 20 : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు, అంజుమన్ తరక్కీ ఉర్దూ కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్, శ్రీ అబీద్ అలీఖాన్ ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్‌ను రాజభవన్‌లో సందర్శించి వారికి అకాడమీ ప్రచురించిన పలు ఉర్దూ గ్రంథములను బహూకరించారు. ఇందులో ఉర్దూలోకి తర్జుమాచేసిన తెలుగు కథానికలు గూడా వున్నాయి.

అకాడమీ చేస్తున్న కృషిని డాక్టరు జాకీర్ హుస్సేన్ అభినందిస్తూ కథానికల ఎడల ఎక్కువ ఆసక్తి కనబరచి ఒక భాషనుండి మరొక భాషలోకి తర్జుమాచేయడం సాహిత్యము వృద్ధి అవుతుందని అన్నారు.

పి. ఎల్. 480 కార్యక్రమ ఒప్పందం పునరుద్ధరణ

వచ్చేసంవత్సరంమాత్రమేమంతనాలు: పాటిల్ వెల్లడి

బొంబాయి, మే 19 కేంద్రవ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు అమెరికాకు బయలుదేరివెళ్లారు. జూన్ 4న అక్కడ జరిగే ప్రపంచ ఆహారమహాసభలో ఆయన పాల్గొంటారు.

అమెరికాలోవుండగా తాను పి.ఎల్. 480 కార్యక్రమాన్నిగూర్చి అక్కడి అధికారులతో సంప్రదించగలనని, అయితే ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించడాని గూర్చి వచ్చే సంవత్సరంలో మాత్రమే మంతనాలు జరుగుతాయని ఆయన నేడు పత్రికావిలేఖరులతో వివరాలు ఎక్కే ముందు జరిపిన గోష్ఠిలో తెలియజేశారు.

"ధరలను అదుపులోవుంచాన్నా, వర్తక వాణిజ్యాలలో అనాచారాలను అరికట్టాలన్నా, ప్రభుత్వం చిత్తశుద్ధితో ధాన్యం పుండక తప్పదు" అని గూడా ఆయన ఈ సందర్భంలో విశదం చేశారు.

జపానులో దిగి అక్కడివారితో భారత దేశంలో జపానుకర్మాగారం పరిపాలను అభివృద్ధి చేయడాన్నిగూర్చి చర్చించగలనని, జపాను సహకారంతో లేదికరణం వ్యవసాయ రికరాం ఉత్పత్తిగురించిగూడా అక్కడివారితో ఆలోచిస్తానని గూడా శ్రీ పాటిల్ తెలియజేశారు.

తపాలా సిబ్బంది వేతనాల హెచ్చింపు

సమాఖ్య కోరనున్నదని కార్యదర్శి వెల్లడి

ఇండోర్, మే 19. ధరల పెరుగుదలను ప్రభుత్వం అరికట్ట లేకపోయినందున తంతి తపాలాశాఖ సిబ్బంది వేతనాల హెచ్చింపు సమస్యను ప్రభుత్వానికి తిరిగి నివేదించగలమని తంతితపాలాశాఖ పనివారల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పాటిబండ్ల సీతారామాంజనేయులు గతరాత్రి వెల్లడించారు.

అఖిలభారత టెలిగ్రాఫ్ గూడ్స్ పనివారల సమితిని నిర్మించిన తర్వాత మహాసభకు ప్రారంభోత్సవం జరిపే నిమిత్తం శ్రీ ఆంజనేయులు న్యూఢిల్లీనుంచి యిక్కడకు వస్తారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

తేది 1-7-63 మొదలు 3 సం॥ వరకు గుంతకల్లు ట్రాన్‌షిప్‌మెంటు షెడ్డువద్ద బోగ్గు మరియు ముతకలోహములను ట్రాన్‌షిప్ చేయుటకై డివిజనల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే, గుంతకల్లు వారిచే సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ట్రాన్‌షిప్ చేయవలసిన సుమారు పరిమాణము ఒకరోజుకు 750 టన్నులు. టెండరు ఫారం ఖరీదు రు. 10/- టెండరు ఫారములను డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్), దక్షిణ రైల్వే, గుంతకల్ వారివద్దనుండి పొందవచ్చు. టెండరు ఫారములు తీసుకొనుటకు చివరి తేది 15-6-63.

డివిజనల్ సూపరింటెండెంటు,
గుంతకల్.

టెండరు నోటీసు

ది 24-5-1963 వ తేది శుక్రవారం మ॥ 4 గంటలవరకు పంచాయితీ కార్యనిర్వహణాధికారిచే పంచాయితీ ఆఫీసువద్ద 6 గ్రావెలు రోడ్లు వేయుటకు పంచాయితీ రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజున కంట్రాక్టర్ల సమక్షములో 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. ఎస్టిమేట్లు, ఇందుకు సంబంధించిన రికార్డు ఆఫీసు పనిచేయు కాలములో చూచుకొనవచ్చును.

పనివివరము : మండపాక పంచాయితీ పరిధిలో 6 గ్రావెలురోడ్లు వేయుట.

ఎస్టిమేట్ల విలువ : రు. 6530/-
ధరావతు మొత్తం : రు. 335/-

(సం) ఆర్. రామకృష్ణంరాజు,
బి॥ గోదావరిజిల్లా. } కార్యనిర్వహణాధికారి,
16-5-63. } మండపాకపంచాయితీ.

కావలెను

కేనరి హైస్కూల్సు, టి. నగర్, మద్రాసు వారికి సూయింగ్ మిస్ట్రెస్ ఉద్యోగానికి ఒక తెలుగు స్త్రీ కావలెను. జీతము, అలవెన్సులు ప్రభుత్వ రేట్లలో ఇవ్వబడును. అభ్యర్థినులు నీడిల్‌వర్కు మరియు డ్రెస్‌మేకింగ్ (హయ్యర్ గ్రేడ్) లందు గ్రూప్ సర్టిఫికేటును, ఎంబ్రాయిడరీలో హయ్యర్ గ్రేడును లేక 3 సం॥ ఇండస్ట్రియల్ స్కూల్ సర్టిఫికేటుపొంది మరియు మద్రాసు రాష్ట్ర ప్రభుత్వము ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు నిర్మించిన టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేటునందు విజయవంతముగ శిక్షణ పొందియుండవలెను. దరఖాస్తులు దిగువ సంతకపుదారుకి లేదా 30-5-63 లోగ పంపవలెను. అభ్యర్థినులు తమ స్వంత ఖర్చులమీద ఇంటర్వ్యూకు వోజరు కావలెను. ఎన్నుకోబడిన అభ్యర్థినులు లేదా 14-6-63 వ ఉద్యోగమందు ప్రవేశించవలెను. దరఖాస్తు కాపీ ఒకటి డి. ఇ. ఒ. మద్రాస్, సౌత్, నుంగంబాక్కం, మద్రాసు-6వారికి పంపవలెను. కైంకర్యరి.

దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు,

టెండరు నోటీసు

నెం. KB/40/63/16-5-63

కొత్తవలస-పైలడిల్ల కొత్త రైల్వేలైను నిర్మాణము సందర్భములో వాల్తేరువద్ద టైప్ Vతో 2 యూనిట్లు, టైపుIV(స్పెషల్)లో 1 యూనిట్ నివాసగృహములను, ఇతరములయిన పనులకు అనుభవంగల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీతఫారములలో సీలువేయబడిన టెండర్లు 25-6-63 తేదీ సా॥ 3 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లను అదేరోజు సా॥ 3-30 గంటలకు దిగువ తెలిసిన ఆఫీసువద్ద తెరువబడును. టెండరుకైన ఎన్నెస్టు పొమ్ము రు. 1,360/-

కంట్రాక్టు షరతులతోగూడిన టెండరు ఫారము వగైరా కావలసినవారు దిగువ సంతకపు దారుని ఆఫీసులో 24-6-63 తేదీవరకు పనిచేయు దినములలో ఏనాడైనను ఫారము 1-కి రు. 5/-(అయిదు రూపాయలు మాత్రం)-ఈసొమ్ము తిరుగుబడరాదు-చీఫ్ కాషియర్, డి.బి.కె.రైల్వే ప్రాజెక్టు,వాల్తేరు ఆర్. ఎస్.వారికి స్వయముగా గాని లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించి, పొందినరశీదును యీ ఆఫీసులో దాఖలుచేసి పొందవచ్చును.

చీఫ్ ఇంజనీర్,
డి. బి. కే. రైల్వేప్రాజెక్ట్స్,
వాల్తేరు ఆర్. ఎస్.

ప్రకటన

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, ఉప్పుటూరుగ్రామ కావురస్తుడు మాదిరాజు ఆదినారాయణ అందరకు ఇందుమూలముగా తెలియజేయడ మేమనగా,

బాపట్లతాలూకా, నూతలపాడు కావురస్తులు 1. బెండపూడి వీరరాఘవయ్య కుమారుడు శివశంకరరావు 2. వీరి అవిభక్త సోదరుల కుమారుడు వెంకట వీరరాఘవ శేషతల్పశాయి అను వారలు. 1. మాదిరాజు ఆదినారాయణ 2. బెండపూడి శివశంకరరావుభార్య సీతారావమ్మ 3. శాఖమూరు భాస్కరరావు అను వారలను ట్రస్టీలుగా యేర్పరచి మాదిరాజు ఆదినారాయణను మేనేజింగు ట్రస్టీగా నియమించి ట్రస్టుడీడు వ్రాయించి రిజిస్టరు చేయించి యున్నారు. ట్రస్టుడీడు దొంగలు యావదాస్తిని మేనేజింగు ట్రస్టీ అయిన నాకు స్వాధీనము చేసియున్నారు. గాన ఇంతటనుండి ఈ ఆస్తులమీద కవుళ్ళకు ఇచ్చుటగాని మక్తాలు వసూలుచేయుటగాని మరేవిధమయిన లావాదేవీలుగాని మేనేజింగు ట్రస్టీ అయిన నాతో జరుగనవలయును. బెండపూడి శివశంకరరావుతో యేలాటి లావాదేవీలు జరుగనూడదు. అప్పులు వగైరా యిచ్చుటగాని, తీసుకొనుటగాని మొదలైన అన్యాక్రాంతములుగాని జరుగనూడదు. అలాచేసిన చెల్లనేరవనియు ఇందుమూలకముగా ప్రకటనచేయడమైనది.

మాదిరాజు ఆదినారాయణ.

కావలెను

రోమన్ కొల్వలకు, పార్టుటైం ఏజెంట్లు కావలెను. ఉచిత నమూనాలకు వ్రాయండి : Roman Knitting Works Regd., Ludhiana-9.

రబ్బరు స్టాంపులు

రబ్బరు స్టాంపులు తయారుచేయుటం నేర్చబడును. మీ అడ్రస్సుగల రబ్బరు స్టాంపు ఉచితముగ ఇవ్వబడును. 20 నయా పై. స్టాంపుతో వ్రాయండి. Amar&Co. Avaniapuram P.O., Madurai-12. (S. I.)

జ్యోతిష గ్రంథము

జ్యోతిర్మణిమాల-ఉత్తరార్ధం-ఇందు సుమారు 200 శుభయోగములు, రాజయోగములు, మహారాజయోగములు, అరిష్టయోగములు-20 సం॥ రములనుండి 120 వరకు ఆయుర్నిర్ణయము, మరణకారణము, వివరముగా దశాంతర్దశ ఫలములతోసహా 400 పేజీల గ్రంథము వెల రు. 6. (పోస్టేజి ప్రత్యేకం) కళాచంద్ర పాఠిC/o ఒరియామిల్స్ హోటల్ మద్రాసు

ఆంధ్రా యూనివర్శిటీ

వాల్తేరునందలి ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలలోని వివిధ కోర్సులందు ప్రవేశం విషయమై :

వాల్తేరు నందలి ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలయందలి వివిధ కోర్సులయందు (దిగువ తెలుపబడినవి) చేరుటకు కావలసిన దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టస్ నష్టము చేయుటకుగాను ప్రిన్సిపాలునకు అర్జీ 1963 మే 20 వతేదీకి తర్వాతను, 1963 జూన్ 8 వ తేదీ వరకును వ్రాసి పొందవచ్చును.

ఈ అర్జీతో అభ్యర్థి (1) 10"×4" సైజుగల స్వంత చిరునామాగల 50 నయా పైసలు స్టాంపు అంటించిన కవరు ఒకటి (2) దరఖాస్తుఫారము మరియు ప్రాస్పెక్టస్ ఖరీదుక్రింద ఒక్కొక్క సెట్టునకు రు. 1/- (ఒక రూపాయి మాత్రం) విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డరును ఆంధ్రా యూనివర్శిటీ పోస్టాఫీసులో చెల్లునట్లుగా ప్రిన్సిపాల్, ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు ఉద్యోగపు హోదాకు మాత్రం వారికి చెల్లించి పొందవలెను. పోస్టల్ ఆర్డర్ పంపువారు ఆ పోస్టల్ ఆర్డర్ నెంబరు,దాన్ని జారీచేయు పోస్టాఫీసు పేరు స్పష్టముగా అర్జీలో వ్రాయాలి.

1963 జూన్ 20 వ తేదీనగాని, అంతకు ముందుగా గాని ప్రిన్సిపాల్‌చే సవ్యమైనదిగా నిర్ణీత అచ్చు ఫారముమీదనే, వాల్తేరులోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలయందు ప్రవేశము గోరువారు దరఖాస్తులు చేయవలెను. అభ్యర్థులు తాము చేరదలచిన కోర్సును స్పష్టముగా వ్రాయవలెను. వేరు వేరు కోర్సులకు వేరు వేరు దరఖాస్తుఫారములను వాడవలెను.

పై రెండింటిని జతపర్చని దరఖాస్తులు గమనింపబడవు. అనగా:

(1) స్వంత అడ్రస్సుగల స్టాంపులు అంటించిన కవరున్ను, మరియు
(2) దరఖాస్తుఫారము ఖరీదు (రు. 1/- విలువగల పోస్టల్ ఆర్డర్)

ఆంధ్ర యూనివర్శిటీ కాలేజి : వాల్తేరులోని కోర్సులు.

1. బి. ఏ. (స్పెషల్) డిగ్రీ (దిగువ తెలిపిన బ్రాంచిలో ఏదైన ఒకటికూడ పొందియుండవలెను.) ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతము, ఫిలాసఫీ, హిస్టరీ, పొలిటిక్సు, ఎకనమిక్సు, లెక్కలు.
2. బి.ఎస్‌సి.(స్పెషల్) డిగ్రీ (దిగువ తెలిపిన బ్రాంచిలో ఏదైన ఒకటికూడ పొందియుండవలెను) ఫిజిక్సు, కెమిస్ట్రీ, లెక్కలు,జియాలజీ, బొటనీ, జూఆలజీ.
3. బి. కాం (స్పెషల్) డిగ్రీ.
4. బి. ఇ. డిగ్రీ.
5. బి. టెక్ డిగ్రీ.
6. బి. ఫార్మ్ డిగ్రీ.
7. బి. ఎల్. డిగ్రీ.
8. దిగువ సబ్జక్టులలో ఎం. ఎ. డిగ్రీ.

సోషల్‌వర్క్, రూరల్ డెవలప్‌మెంటు & కో-ఆపరేషన్, ఆంత్రోపాలజీ, లెక్కలు, ఫిలాసఫీ, హిస్టరీ, పొలిటిక్సు, ఎకనమిక్సు, ఇంగ్లీషుభాష & లిటరేచర్ మరియు తెలుగు భాష మరియు లిటరేచర్.

9. ఎం.ఎస్‌సి. డిగ్రీ(దిగువతెలిపిన బ్రాంచిలో ఏదైన ఒకటి పొందియుండవలెను. లెక్కలు-ఫిజిక్సు, ఫిజిక్సు, న్యూక్లియర్ ఫిజిక్సు, కెమిస్ట్రీ) (ఆర్గానిక్, ఇన్-ఆర్గానిక్, అనాలిటికల్ న్యూక్లియర్ కెమిస్ట్రీలలో స్పెషలైజేషన్ లతో) బొటనీ, జూఆలజీ, జియాలజీ, ఓర్-డ్రెస్సింగ్, స్టాటిస్టిక్సు.
10. ఎం.ఎస్‌సి.(టెక్)డిగ్రీ: (దిగువ తెల్పిన సబ్జక్టులలో ఏదైనా ఒకటి పొందియుండాలి) అప్లైడ్ ఫిజిక్సు, జియోఫిజిక్సు, మెటియరాలజీ, ఓషనోగ్రఫీ, అప్లైడ్ జియాలజీ.
11. ఎం. టెక్ డిగ్రీ.
12. ఎం. ఫార్మ్ డిగ్రీ
13. ఎం.కాం. డిగ్రీ
14. ఎం.బి.ఎ. డిగ్రీ
15. ఎం.ఎల్. డిగ్రీ
16; కోఆపరేషన్, రూరల్ స్టడీస్‌లలో పోస్టు గ్రాజుయేటు డిప్లొమా కోర్సు.
17. దిగువ తెల్పిన సబ్జక్టులలో డిప్లొమా కోర్సులు : థియేటర్ ఆర్ట్సు, ఆక్టింగు, జాగ్రఫీ, లైబ్రేరియన్‌షిప్, హిందీ.

పేపర్.డి. (పరీక్ష డిగ్రీ) : హ్యూమనిటీస్, సైన్సు సబ్జక్టులలో రిపర్సి పనుతులు కలవు.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర యూనివర్శిటీ కాలేజి, వాల్తేరు.

క్రీడారంగం

ప్రపంచం బాస్కెట్‌బాల్ :

ఒకేఒక పాయింటు తేడాతో అమెరికాపై రష్యా గెలుపు

రియో డి జనీరో, మే 19: నేడిక్కడ ప్రపంచం ఎమెచూర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో, విరామ సమయానికి రెండు పాయింట్లు వెనుకబడివున్న రష్యా విరామానంతరం విజృంభించి 75-74 పాయింట్లతో అమెరికాను ఓడించివేసింది.

ఈ ఓటమితో అమెరికాకు ప్రపంచం ఛాంపియన్‌షిప్ చేజార్చే అవకాశం పొయినట్లే.

ఇక్కడికి అమెరికా ఒకేఒక మ్యాచి గెలుచుకొన్నది. రెండింటలో ఓడిపోయింది. ఇంకా ఒక మ్యాచీలో పాల్గొనవలసి వున్నది. ప్రత్యేకు ఈ టోర్నమెంటులో ఇది రెండవ ఓటమి. ఇంతవరకు ఓటమి ఎరుగదగిన యుగోస్లావియా, నిరుటి విజేతలైన బ్రాజిల్ కూడా టోర్నమెంటులో ఇప్పటికి అజేయంగా వున్నవి,

గత శుక్రవారంనాడు యుగోస్లావియా కూడ మ్యాచీలో ఇటలీపై 85-74 పాయింట్లతో గెలుపు సాధించింది.

మరొక మ్యాచీలో ఫ్రాన్సు పోర్టోరికోపై 67-60 పాయింట్ల విజయం సాధించింది.

యుగోస్లావియా పోర్టోరికోను 75-73 పాయింటుతో ఓడించింది. విరామ సమయంలో కూడు ఎన్విధమైన రెండుపాయింట్లు (34-32) వ్యత్యాసమేవుండడం గమనార్హం.

గురువారంనాడు ఈ పోటీలు ప్రారంభమైనవి. మొదటి మ్యాచీలో యుగోస్లావియా అమెరికాను 75-73 పాయింట్లతో ఓడించివేసింది.

ఆరన్‌కు ఐదవ పరాజయం

చెస్‌పోటీలో శుక్లాచే

బొంబాయి, మే 19 : నేడిక్కడ జాతీయ చతురంగ పోటీలలో 13 వ రౌండ్‌లోవాయిదా పడిన మ్యాచీలు మాత్రమే కొనసాగించబడినవి.

నేటి పోటీలలో విశేషం జాతీయ ఛాంపియన్ ఆరన్‌ను (మద్రాసు) చె. కె. శుక్లా ఓడించడం, సభల్కర్-మదన్‌ల (ఉభయులూ మహారాష్ట్రీకు చెందినవారు) మ్యాచి "డ్రా" కావడమూను.

ఇప్పటికి ఫరూక్ అలీ 11 పాయింట్లతోను సభల్కర్ 10½ పాయింట్లతోను ప్రథమ ద్వితీయస్థానాలు వహించివున్నారు.

మదన్, శుక్లాలు చెరి 8½ పాయింట్లు సంపాదించి వున్నారు.

7½ పాయింట్లు మాత్రమే గడించి వున్న ఆరన్‌కు తుదకు ఏ బహుమతి గిట్టేటట్టు లేదు.

పెట్రోశ్యాన్ విజయ సూచన

ప్రపంచ చతురంగం పోటీలో

మాస్కో, మే 19: ప్రపంచం చతురంగం ఛాంపియన్‌షిప్ పోటీలలో 21 వ గేమును 10 ఎత్తులలోనే గెలుచుకొని ఇప్పటికి 12 పాయింట్లు సంపాదించిన జర్నలిస్టు పెట్రోశ్యాన్, ఛాంపియన్‌షిప్ గెలుచుకోవడం దాదాపు తథ్యమన్ చెప్పవచ్చు, ఇంకా మూడు గేములు జరుగవలసి వున్నది. టిలో కనీసం ఒక్కటి "డ్రా" అయినా మొత్తం 12½ పాయింట్లతో ఆయన ప్రపంచ టైటిల్ విజేత అవుతారు.

పెట్రోశ్యాన్ ప్రత్యర్థి ప్రస్తుత ఛాంపియన్ శ్రీ బొట్వినిక్ ప్రస్తుతం మొత్తం తొమ్మిది పాయింట్లు సంపాదించుకొని వున్నారు.

ఆకివీడులో బాడ్మింటన్ పోటీలు

ఆకివీడు, మే 19: పశ్చిమ గోదావరిజిల్లా ఆకివీడులో రాష్ట్రస్థాయిలో బాడ్మింటన్ పోటీలు జూన్ ఒకటవ తేదీనుంచి జరుగుతవి. శ్రీ పులవర్తి వెంకటనుబ్బారావు ప్రారంభోత్సవం జరుపుతారు. 5 వ తేదీని బహుమతులను శ్రీ గోకరాజు రంగరాజు అందజేస్తారు.

శ్రీ పులవర్తి అయ్యన్న మెమోరియల్ బాల్ బాడ్మింటన్ క్లబ్ నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఎంట్రీలు మే 25 వ తేదీలోగా చేరాలి. 26 వ డ్రా వేస్తారు.

నిరుడు ఈ పోటీలలో లవకుమార్ పార్క్వర్స్ (విజయవాడ), ఎస్. ఆర్. ఎమ్. క్లబ్ (బందరు) ప్రథమ ద్వితీయస్థానాలు వహించినవి.

ఢిల్లీనుంచి మద్రాసుకు ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ, మే 19 : జూన్ 2 వ తేదీ నుంచి జులై 7 వ తేదీవరకూ ప్రతి ఆదివారంనాడు న్యూఢిల్లీనుంచి మద్రాసుకు ఒక ప్రత్యేకరైలు బయలుదేరుతుంది.

ఈరైలు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలో బయలుదేరి మంగళవారం ఉదయం మద్రాసు చేరుకుంటుంది.



అనుపమవారి "ఈడూజోడులో మానసిక ఆందోళనతో తుమిలిపోతూ విచిత్రమైన సన్నివేశాలలో చిక్కుకున్న పాత్రను అతి సమర్థతతో నిర్వహించిన శ్రీ గుమ్మడి.

అంధ్ర విశ్వవిద్యాలయం :

ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

వాల్తేరు, మే 19 : 1963 ఏప్రిల్, మే మాసాలలో జరిపిన ఎం. బి. బి. ఎస్. పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఎం. బి. బి. ఎస్. మొదటి సం॥ పార్టు II

ప్రథమశ్రేణి : 699 815 1251 మరియు 1327.

ద్వితీయశ్రేణి : 685 87 89 91 92 96 702 04 11 12 13 14 16 17 20 31 33 35 36 42 43 46 49 50 51 55 57 60 64 65 66 67 68 78 84 90 91 802 04 07 09 12 21 23 24 26 27 28 31 32 36 43 45 934 37 46 54 65 84 89 1013 23 28 30 40 43 46 56 61 63 69 73 77 1213 14 19 23 26 30 32 37 39 44 53 54 57 61 63 69 70 71 78 82 83 85 86 89 91 92 96 97 98 99 1301 04 06 12 14 15 19 20 22 23 24 25 26 28 29 34 35 36 38 40 42 44 45 మరియు 1349.

అనాటమీలో ఉత్తీర్ణులు : 697 700 06 19 24 26 52 77 81 94 820 25 29 48 49 50 52 53 54 55 57 58 59 60 61 63 64 65 935 47 52 56 61 64 77 85 87 91 1009 11 14 25 29 31 34 37 44 67 74 87 89 91 92 93 94 95 96 1104 06 07 1204 08 27 34 46 59 72 88 1309 13 37 41 54 58 59 60 61 64 65 67 69 మరియు 1370.

ఫిజియాలజీలో ఉత్తీర్ణులు : 686 88 90 94 95 708 15 21 28 29 37 53 56 62 63 75 89 92 96 98 801 05 08 10 22 40 41 44 66 67 69 71 73 962 68 78 79 1003 10 50 55 59 62 68 1108 09 10 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 1207 25 28 31 38 40 42 43 52 55 56 58 65 77 79 80 84 90 1303 07 10 11 18 30 51 71 72 73 74 77 మరియు 1378.

730 నంబరు అభ్యర్థి పరీక్షా ఫలితము తరువాత ప్రకటించబడును.

ఎం. బి. బి. ఎస్. 2 వ సం॥ పార్టు I ఫార్మకాలజీ

1381 82 83 84 85 86 87 88 89 90 91 92 94 95 96 97 98 99 1400 01 02 03 04 05 06 07 08 09 10 11 12 14 15 16 17 18 20 21 23 24 25 27 28 29 32 34 35 39 40 41 42 44 45 46 48 49 50 51 52 53 56 57 58 59 61 62 64 65 67 68 69 70 71 72 73 74 77 78 79 80 84 85 88 90 1574 7576 77 78 80 81 83 84 86 87 89 90 91 92 93 94 95 96 98 1602 03 04 07 08 10 11 12 14 15 16 17 18 19 20 21 23 24 25 26 28 31 33 34 35 36 37 40 1703 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 23 24 25 26 27 28 29 30 31 34 35 36 37 38 40 41 42 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 89 90 మరియు 1791

పార్టు II

ప్రథమ శ్రేణి : లేరు.

ద్వితీయ శ్రేణి : 1491 93 95 96 99 1501 02 05 06 07 08 09 10 11 12 14 15 17 18 20 21 22 23 24 27 30 32 33 34 35 36 37 39 41 42 43 44 45 46 47 48 49 51 52 1641 50 53 55 56 57 59 62 64 67 68 70 71 72 73 74 77 78 81 82 83 84 1792 94 95 96 97 98 1800 01 03 04 05 06 07 08 09 10 11 13 14 15 16 17 18 21 24 25 26 28 29 30 31 33 34 35 36 37 38 39 40 42 43 45 46 47 49 50 51 52 54 56 57 మరియు 58.

ఫారెన్సిక్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులు: 1488 89 92 94 98 1500 04 13 16 19 26 28 31 40 50 67 68 69 70 71 72 73 1640 42 43 45 46 47 49 51 54 63 65 66 69 75 76 79 80 98 99 1700 01 02 90 91 93 1802 12 19 22 23 32 44 55 72 73 74 75 76 77 78 మరియు 1879.

పాథాలజీ, బాక్టీరియాలజీలో ఉత్తీర్ణులు: 1525 53 54 56 57 59 60 61 62 63 65 66 1685 86 87 88 90 91 92 93 94 95 96 97 1799 1841 53 60 62 63 64 69 మరియు 1871

ఎం. బి. బి. ఎస్. ఫైనల్

పార్టు 1 (అస్థిమాలజీ, ఇ. ఎస్. టి. జబ్బులు): 1880 81 85 86 87 88 89 92 93 94 96 99 1900 01 03 04 05 06 07 08 12 16 17 18 19 20 21 23 24 25 26 27 28 29 30 31 32 88 89 90 91 92 93 94 95 96 97 98 99 2000 01 02 04 05 07 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 28 29 30 31 32 33 34 35 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 52 54 55 56 57 58 59 60 61 63 64 65 66 67 మరియు 2868.

పార్టు II

ప్రథమ శ్రేణి : లేరు.

ద్వితీయ శ్రేణి : 1920 24 25 33 36 38 41 42 44 46 47 48 49 50 51 52 54 55 56 57 59 60 61 64 65 66 2004 08 09 10 11 12 50 54 55 56 57 59 60 69 70 71 72ఎ 73 74 75 78 79 80 81 82 83 84 85 87 89 90 93 94 2100 01 02 03 05 09 మరియు 2110.

(పేథాలజీ, సోషల్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులు 1916 23 26 29 32 39 43 45 53 58 62 63 71 76 2003 05 06 13 52 58 61 62 63 77 86 88 91 92 95 96 97 98 99 2104 06 07 08 మరియు 2111.

మెడిసిన్‌లో ఉత్తీర్ణులు : 1917 18 21 23 26 27 30 34 35 37 39 40 43 45 53 58 62 63 68 70 72 73 77 78 79 80 2002 05 06 07 13 58 63 64 65 66 72 76 77 86 88 91 95 96 2104 06 07 13 14 15 18 19 20 మరియు 2121.

సర్జరీలో ఉత్తీర్ణులు : 1917 18 29 30 34 35 39 40 53 58 62 63 68 81 82 83 2052 63 64 72 76 77 86 92 97 99 2106 07 08 11 14 15 17 22 23 25 మరియు 2126.

అబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీలో ఉత్తీర్ణులు: 1916 17 18 23 30 31 32 34 35 37 40 43 46 84 85 86 2002 05 52 68 72 76 88 91 92 95 97 98 2104 08 12 మరియు 2117

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.7

బుధవారం, మే 22

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తిసుధ కాసేపటి 7-15 పద్మతాంశం 7-20 ఎస్.భానుమతి 7-45 ఆశాలతా కులకర్ణి : భయాలీ 8-15 దేశభక్తి పాటలు 8-30 డి. శేషగిరిరావు : వయోలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం సీ॥ కార్యక్రమం 1-30 ఆశాలతా కులకర్ణి : భజాల్ 1-40 హిం. వా. 2-00 హైదరాబాద్ బి పరె 2-10 ఉ. వా. 2-20 బి పరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 ప్రాం. వా. 6-20 కన్నడ శోభనం 7-15 ఆదాన్ ప్రదాన్ (హిందీ) 7-30 బి పరె 7-45 ప్రసంగం (హిందీ) 8-00 గుడిగంట, నాటిక 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 (ఢిల్లీనుండి రిలే 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 సుగమ సంగీత్ 10-00 ఆశాలతా కులకర్ణి : భయాలీ 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు.)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎపరె 7-45 ప్రసార సమాప్తి.

(49. 02 మీటర్లు)

8-00 ఎ పరె 9-30 ప్రసార సమాప్తి

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ పరె 2-00 వాతావరణ సూచన- ఎస్. భానుమతి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎపరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 డి. శేషగిరిరావు: వయోలిన్ 8-00 ఎ పరె 9-15 భారతదేశం చైనా భూతం 9-30 ఎ పరె 10-00 సంగీతామృతం- ఎస్. ఎస్. గోపాలకృష్ణన్: వయోలిన్ 18-30 ఎ పరె 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటివిశేషం 7-20 చతురంగము — కదంబ కార్యక్రమము 7-30 వి. ఎల్. జానకిరాణి 8-15 హైదరాబాద్ పరె 8-30 ఎ పరె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 భారతదేశము: చైనా భూతము రూపకం 1-40 హిం. వా 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 రణదుందుభి 8-00 విరామసంగీతం 8-45 (ఢిల్లీనుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 లలితసంగీతం 10 వి ఎల్. జానకిరాణి 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 6-50 తుంబ్రా పైడల్‌గోల్ 7-00 ఆరుబోల్ పాట్కు: మహాగ్రంథ పఠనం 7-05 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 జ. వా. 7-30 శ్రీయిది కురిప్పుగోల్ 7-35 ఎ. కె. సి. నటరాజన్ : క్లారినెట్ 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 పెణ్ణులగం స్త్రీలకు (తిరుచ్చినుండి రిలే) 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన గీతమంజరి 2-00 జ. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎమ్. బాలసరస్వతి 6-05 ప్రాంతీయ శ్రీయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 7-15 జ. వా. 7-30 శ్రీయిది అరంగల్ 7-45 నాటిక తమిళం (తిరుచ్చినుండి రిలే 8-00 వి. ఆర్. కృష్ణన్ 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-45 వాద్య సంగీతం 9-00 వి. ఆర్. కృష్ణన్ 9-30 మెల్లిశై పాడల్‌గల్ 9-45 వామగిరి పేట్టై కృష్ణన్ నాదస్వరం 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)
(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాసు ఎ పరె 7-15 వాద్యగోష్ఠి 7-30 మణితిరునాడు రూపకం (తమిళం) 7-50 మెల్లిశై 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 ప్రసారసమాప్తి. 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి.

(211.3, 60.98. మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ పరె 6-20 వాతావరణ సూచన తేజ్యవార్తల (అరగం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 పాడుపాట్య (రూపకం) 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 పాశ్చాత్య సంగీతం 8-00 గుడిగంట నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 8-30 ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మే 20 : కోఠీలోని సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్	75/80
1. సన్నబియ్యం	63/75
2. దొడ్డబియ్యం	45/48
3. తక్కువ బియ్యం	52 54
4. నంబరు 19 బియ్యం	51/54
5. గొట్టబియ్యం	43/44
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే.బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	63.00
10. ఢిల్లీ బోగాల బియ్యం	
11. తెల్ల జొన్నలు	40/46
12. చాప్తీ జొన్నలు	30/36
13. పచ్చ జొన్నలు	32/33
14. వనుకు	140/146
15. కందులు	57/64
16. ఎర్ర కందులు	50/57.50
17. పెసల	46/50
18. మినుములు	63 72.50
19. పంకలు	
20. శనగలు	44.75/46
21. ఉలవలు	31 50/32
22. తెల్

రాష్ట్రపతికి ఇస్పహాన్ ప్రజల ఘనస్వాగతం

ఇరాన్ ప్రాచీన సాంస్కృతిక కేంద్రంలో డా॥ రాధాకృష్ణ హృదయాన్ని కదల్చిన సన్నివేశం

ఇస్పహాన్, (ఇరాన్) మే 19: రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఇరాన్‌లోని సుప్రసిద్ధ చారిత్రాత్మక, సాంస్కృతిక కేంద్రమైన ఇస్పహాన్‌కు నేడు చేరుకున్నప్పుడు యిక్కడ ప్రజలు ఆయనకు హృదయ పూర్వకమైన స్వాగతమిచ్చారు.

పురుషులు, స్త్రీలు యూనిఫారం దుస్తులు ధరించిన బడి పిల్లలు, కార్మికులు, విద్యార్థులు, స్వాగత వాక్యాలు వ్రాసివున్న అట్టలు పుచ్చుకొని జయజయధ్వానాలతో రాష్ట్రపతిని ప్రేమ పురస్సరంగా తమ పట్నానికి ఆహ్వానించారు.

షా మసీదు ముందున్న విశాలమైన ఆవరణలోను మసీదుకు పోయే మార్గంలోను అనేక మంది ప్రజలు గుమిగూడి పార్శ్వధ్వానాలతో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు జేజేలు పలికారు.

రాష్ట్రపతి, మసీదునుండి మొదటికి రావటంతోనే వేలాది బారి బారికలు, 'భారత రాష్ట్రపతికి సుస్వాగతం' అని నినాదాలు చేశారు. ఉత్సాహభరితంగా యీ పిల్లలు పలికిన స్వాగత వచనాలకు రాష్ట్రపతి హృదయం కరిగిపోయినట్లు కనిపించింది. చేయి వూపుతూ వారి శుభాకాంక్షలను ఆయన స్వీకరించారు.

పర్షియా రాజు షా అబ్బాస్‌చే నిర్మించబడిన యీ షా మసీదు ఇరానియన్ శిల్పనిర్మాణానికే అద్భుతమైన ప్రతీకగా భావించబడుతున్నది.

డా. రాధాకృష్ణన్ ఇస్పహాన్ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు గవర్నర్ జనరల్, తదితర రాష్ట్రనాయకులు ఆయనకు స్వాగతం పలికారు.

ఇరాన్ ప్రధానితో గోపాలరెడ్డి గోష్ఠి

భారత సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డి. గోపాలరెడ్డి, ఇరాన్ ప్రధాని అసాదుల్లా అలమ్‌ను నేడు ఆయన కార్యాలయంలో దర్శించి అర గంట పైగా సంభాషణలు జరిపారు. పరస్పర ప్రయోజనకర సామాన్య విషయాలపై యిష్టాగోష్ఠి జరిపినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి బృందం, రేపు ఉదయం ఇస్పహాన్ నుంచి షిరాజ్‌కు బయలుదేరనుంది.

ఆభివృద్ధి చెందని దేశాల ఉత్పత్తులు

సుంకాల రద్దుకు షా విజ్ఞప్తి

జెనీవా, మే 17 పాక్షికంగా అభివృద్ధి చెందినదేశాలు అంతగా అభివృద్ధిచెందినదేశాల సమ్మతులకు లేక సూర్కాటులు కట్టవలసి, సుంకాలూ పేణకుఅవరోధాలను తొలగించాలని భారతప్రభుత్వంలో అంతర్జాతీయ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనూభాయ్ షా విన్నవించారు.

అంతర్జాతీయ వాణిజ్య సుంకాల ఒప్పందపరిరక్షణ మంత్రుల మహాసభలో శ్రీ షా ప్రసంగిస్తూ పారిశ్రామికరాజ్యాలనుంచి వస్తువులు కరీదుచేసేశక్తి, సాంకేతిక ప్రవీణులను తెచ్చుకొనేశక్తి తమకు చాలా తక్కువన్నారు.

వ్యవసాయోత్పత్తులకు సుంకాల తగ్గింపు

కెనెడీ ప్రత్యేక ప్రతినిధి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ మాట్లాడుతూ సుంకాల కోతపై వచ్చేసంవత్సరంలో అమెరికా అధ్యక్షుడి జరుగబోవు చర్చలలో వ్యవసాయోత్పత్తులుకూడా చేరలన్నారు. వాణిజ్య నిర్బంధాలు వీలైనంత వరకు తొలగించ యత్నించవలసిందని మంత్రులను కోరారు.

బ్రిటిష్ ప్రతినిధి శ్రీ ఫెడరిక్ ఎర్లర్ మాట్లాడుతూ బదులుదేశాలు ఉత్పత్తుల వ్యాపారానికి మార్గాలు చూపడంలో బ్రిటన్‌తో కలసి కృషిచెయ్యవలసిందని కోరారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహా సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహాసంఘంలో ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శిని రాష్ట్రప్రభుత్వం సభ్యుడ్గా నియమించింది. ఆయన కాకపోతే, ఆయన తరఫు ప్రతినిధియైనా ఈ సభ్యత్వాన్ని వహించవచ్చు. పోతే ఈ సలహాసంఘం సంవత్సరంలో రెండుసార్లు సమావేశం కావాలని గూడా ప్రభుత్వం ఆదేశించింది.

లండన్‌లోని మార్బల్ ఆర్చ్ భవనంతో జరిగిన కామన్‌వెల్త్ వాణిజ్యమంత్రులసభకు వచ్చిన భారతమంత్రి శ్రీ మనూభాయ్ షాకు బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ రంకిన్ కాండీస్ స్వాగతం చెప్పారు

మధ్యవర్తిత్వం సాగే కాలంలో ఢిల్లీకి ఆయుధాల నిలుపుదల

పాకిస్తాన్ పెట్టుకొనగల మొరపై ఊహాగానం: కాలయాపన కుతంత్రం

కరాచీ, మే 19: కాశ్మీర్‌సమస్య విషయంలో భారత్ మొండిపట్టుదల చూపుతున్నదని వ్యంగ కట్టుకథను పాశ్చాత్యరాజ్యాలకు చెప్పే ఉద్దేశంతో పాకిస్తాన్ అనవసర కాలయాపన చేస్తున్నట్టు తోస్తున్నది.

కాశ్మీర్ వివాదాన్ని మధ్యవర్తి పరిష్కరించేందుకు భారత్ అసక్తి చూపడంలేదని, బ్రిటన్ అమెరికాల ప్రతిపాదనను అమోదించడంలో ఉద్దేశం కాలయాపన అయ్యేటట్టు చూసి, వచ్చే జూన్‌లో అమెరికా కాంగ్రెస్ భారీ ఆయుధసహాయం మంజూరు చేసేటట్టు చూసుకొనడమని పాకిస్తాన్ ప్రచారసాధనలు ప్రచారం ప్రారంభించినవి. భారత్‌కు సహాయం చేసే ఉద్దేశంతో పాశ్చాత్యరాజ్యాలు వేసిన వలలో పాకిస్తాన్ చిక్కుకోలేదని అని పెర్కొనగలిగింది.

భారత్ న్యాయానికి నిలబడనందువల్ల కాశ్మీర్‌పై చర్చలు విఫలమైనవని పాశ్చాత్య రాజ్యాలలో ప్రచారంసాగిస్తూ వుండడంద్వారా భారత్‌కు సహాయం నిలవగల గుతామని పాకిస్తాన్ భ్రమిస్తూవున్నది.

మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ అంగీకరించే పక్షంలో అంతా సవ్యంగానే పోతున్నదని, కాశ్మీర్‌లో భారత్-పాకిస్తాన్ సైన్యంలో సంఘర్షణకు దిగనవే ధైర్యం పాశ్చాత్య రాజ్యాలకు కలుగుతుందని పాకిస్తాన్ అభిప్రాయపడుతున్నది. ఇట్టి అభిప్రాయం కలిగిన నాడు భారత్‌కు పాశ్చాత్య రాజ్యాలు భారీగా సహాయం తెయ్యడం తథ్యమని పాకిస్తాన్ భయపడుతున్నది గూడా.

కాశ్మీర్ పరిష్కారానికి ఆయుధ సహాయానికి మడిలేదని బ్రిటన్ అమెరికాలు భారత్‌కు అభయమిచ్చి నప్పటికీ పీటముడి బిగింపడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తూనే వున్నదని పరిశీలకులు వాళ్ళు నమ్ముచున్నారు.

మధ్యవర్తిత్వం కాలంలో

కాశ్మీర్ నివాదంపై మధ్యవర్తిత్వం కొనసాగుతున్న కాలంలో భారత్‌కు ఆయుధసహాయం నిలిపివేయాలని పాకిస్తాన్ కోరవచ్చునని ప్రభుత్వ ప్రాకం కల ఒక పత్రిక నెమ్మదిగా ఒకవార్త జారవిడిచింది.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం యావత్తుచే జక్కనినక్షణంలో కాశ్మీర్‌లోని పాకిస్తాన్‌కు కట్ట బెట్టడానికి దోహదమిచ్చే మార్పాలను మధ్యవర్తికరన్యంగా నిర్ణయించేందుకు పాకిస్తాన్ పాచికలు వేసిన వేయవచ్చునని కూడా తెలుస్తున్నది,

మధ్యవర్తి తనమంతవాలు ముగించేందుకు వ్యవధి నిర్ణయించాలని కూడా పాకిస్తాన్ కోరవచ్చునట.

పాకిస్తాన్ మొండిపట్టుదల

బక్షి ఖండన

శ్రీనగర్, మే 19: జపాన్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాల వార్తాసంస్థకు చెందిన ముగురు ప్రముఖులతో కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి ఘులాం మహమ్మద్ సడిక్కడ ముచ్చటిస్తూ పాకిస్తాన్ మొండి పట్టుదలవల్ల, సమస్యకాలను ఎదుర్కొనేధైర్యం పాకిస్తాన్‌కు లేనందువల్ల కాశ్మీర్‌పై భారత్-పాకిస్తాన్ చర్చలు విఫలమైనవి వన్నారు.

మతోన్మాద పాతిదికపైన, విద్వేషం, హింస, దురాక్రమణల ప్రాతిపదికపైన కాశ్మీర్ సమస్యను పరిష్కరించడం కల్లఅని ఆయన నొక్కి చెప్పారు.

గాల్‌బ్రెత్ సంభాషణ

న్యూఢిల్లీ, మే 17: భారత్‌లో బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్‌బాల్, అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రెయిత్ కామన్‌వెల్త్ శాఖ కార్యదర్శి శ్రీ గుణదేవ సింగ్‌ను నేడు విడిగా కలుసుకొన్నారు.

భారత్-పాకిస్తాన్ చర్చల వైఫల్యం గురించి వీరు సంభాషించారు.

సమగ్ర కౌలుదారీ శాసనం

మే 28 న పి. సి. సి కార్యవర్గం పరిశీలన

హైదరాబాద్, మే 18: ప్రస్తుతము సెలెక్టు కమిటీముందువున్న సమగ్ర కౌలుదారీ శాసనముగూర్చి పార్టీ అభిప్రాయాలను ఖరారు చేసే నిమిత్తము ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మే 28 న తేదీన సమావేశము అవుతుంది. ఈ విషయంలో పార్టీ దృక్పథాన్ని నిర్ణయించే స్వేచ్ఛను శాసనసభా కాంగ్రెసు పక్షము పి. సి. సి కార్యవర్గమునకు ఇచ్చివున్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని కేంద్రాధికారం కిందకు తీసుకోవాలని, కేంద్ర జాతీయేతర విద్యుత్ సంస్థను నెలకొల్పాలని అఖిల భారత పారిశ్రామికోత్పత్తిదారుల సంఘంవారు ఒక నివేదిక ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భూమి మార్పుల చలామణీ

ప్రభుత్వ ప్రతిపాదనకు ప్రణాళికా సంఘం ఆమోదం

హైదరాబాద్, మే 18: తెలంగాణా పాంత కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టమునకు వ్యతిరేకముగా జరిగిన కొన్ని భూమి మార్పులను క్రమబద్ధీకరిస్తూ శాసనము చేయుటకు ప్రణాళికా సంఘంవారు అంగీకరించారు.

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రా రెడ్డి ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఇక ప్రభుత్వము శాసనము చేయగల దన్నారు. ఇంతవరకు ప్రణాళిక సంఘంవారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను తోసివేస్తూ వచ్చారు.

చైనాలో పత్తి, పరి పంటలకు తెగుళ్లు

పెకింగ్ రేడియో ప్రకటన: పంటలరాలుబడి తగ్గవచ్చునని ఆందోళన

హాంకాంగ్, మే 19: చైనాలో చాలాకాలంగా వర్షాలులేక దుర్భిక్షాన్ని అనుభవిస్తున్న పెక్కు రాష్ట్రాలలోని పంటలకు ఇప్పుడు చీడ పురుగులు, తెగుళ్ళ ప్రమాదం ఏర్పడినట్లు పెకింగ్ రేడియో వెల్లడించింది.

చైనాలో పత్తిసంట అధికంగా పండించడానికి ప్రసిద్ధి చెందిన షాన్సీ రాష్ట్రంలో పత్తిపంటకు తెగుళ్లు పెచ్చుగా వున్నట్లు ఈ రేడియో ఉదహరించింది. అయితే ఈ ప్రాంతపు వ్యవసాయాధికారులు వెంటనే తగిన సుందులను ఈ ప్రాంతానికి పంపించారని, కమ్యూనులలోని రైతులలో పెక్కుమంది ప్రస్తుతం ఈ తెగుళ్ల నివారణ కార్యక్రమాలలో నిమగ్నమై వున్నారని కూడా ప్రకటించింది.

వరిపంటకు ప్రసిద్ధిచెందిన క్యాంగ్సూ రాష్ట్రంలోకూడా వరిపంటకు తెగులు విస్తరితంగా వుందని, దీని నివారణకు అక్కడి రైతులు శక్తికొలది కృషి చేస్తున్నారు. రైతులు త్వరితంగా ఈ తెగుళ్లను అరికట్టకపోతే, ఈ ఏడాది పంటల రాలుబడి పూర్తిగా తగ్గిపోగలదనికూడా పెకింగ్ రేడియో ఆందోళన ప్రకటించింది.

ఒంగోలు - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సు

వైస్ అడ్మిరల్ కటారి ప్రారంభోత్సవం

హైదరాబాద్, మే 20: ఇవాళ రాత్రి 8-30 కు ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అధ్యక్షుడు వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఒంగోలునుండి హైదరాబాద్‌కు రాత్రిసేవ ప్రయాణముచేసే ఎక్స్‌ప్రెస్‌కు ప్రారంభోత్సవంచేస్తారు. రాత్రిసేవ బస్సులను నడపడము ఇదే మొదలు.

ఈ బస్సు హైదరాబాద్‌లో రాత్రి 9 గంటలకు బయలుదేరి మర్నాటి ఉదయం 7-30 లకు ఒంగోలు చేరుతుంది. ఒంగోలులో రాత్రి 7 గంటలకు బయలుదేరి ఉదయం 5-20 లకు హైదరాబాద్ చేరుకుంటుంది. దారిలో ఈ బస్సులు నార్కెట్‌పల్లి, సూర్యాపేట, కోదాడు, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ, గుంటూరు, చీరాలపూరిరోపేటలలో ఆగుతవి. గుంటూరులో 30 నిమిషాలు పాటు నిలిచే ఏర్పాటుచేశారు. ఈ బస్సులో ప్రయాణమునకు ముందుగా టిక్కెట్లుకొనే ఏర్పాటు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఒంగోలులో చేశారు. హైదరాబాద్‌కు ఒంగోలునుంచి 10, గుంటూరునుండి 19, విజయవాడనుండి 20 సీట్లు రిజర్వు చేశారు. హైదరాబాద్‌నుండి ఒంగోలుకు రు 13 ఛార్జీ నిర్ణయించారు. సీట్లు రిజర్వేషన్‌కు నాలుగు అణాలుచొప్పున వసూలు చేస్తారు.

మెషెద్‌లో వరదలు; 61 మంది మృతి

టెహరాన్, మే 19: వరదల పలితంగా రష్యా సరిహద్దు సమీపంలోని మెషెద్ నగరంలో 61 మంది మరణించారనిమరి 500 ఇళ్ళు నామరూపుల్యాయని నేడిచటికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి. గత 24 గంటల నుండి అకాల వర్షాలు కురుస్తున్నాయని వార్తలు తెల్పాయి.

బెంగుళూరుకు కావేరి నీటిసప్లయి

అమలుకు మైసూరు ప్రభుత్వ నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, మే 19: నీటిపంపిణీ, ముడుగునీటి నిర్మాణాలతో సహా బెంగుళూరు పట్టణానికి కావేరినీటి సరఫరా సమగ్ర పథకాన్ని అమలు జరుపడానికి మైసూరు ప్రభుత్వము నిర్ణయించినదని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ ఎం. ఎస్. ధాకర్‌తో చర్చించిన తరువాత యీ నిర్ణయం చేయబడినది.

ఈ పథకం అమలుకు రు 23 కోట్లు ఖర్చవుతుందని, అమలుకాలంగేడ్డుకు పూర్తవుతుందని, త్వరలో ప్రాథమిక పనులు ప్రారంభించబడుతవని శ్రీ నిజలింగప్ప చెప్పారు. ఇందుకు కావలసిన యంత్రాలను ఖరీదు చేసేందుకు రు 4 కోట్లు విదేశీ దవ్యము అవసరమగనుకను, రక్షణశాఖకు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన చాలా పరిశ్రమలు యిక్కడ వున్నవి గనుకను ఈపథకం అమలుకేంద్రప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సహాయము కేస్తుందని భావించబడుతున్నదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ

సత్ఫలితాలు కలిగినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

వెల్లూరు, మే 19: అధికార వికేంద్రీకరణంవల్ల మద్రాసు రాష్ట్రంలో సంతృప్తికరమైన ఫలితాలు లభించాయనీ, పంచాయతీ పాలన కొనసాగుతున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజు తెల్పారు.

ముఖ్యమంత్రి తిరువన్నామలై విమోజక వర్గం గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భాన, నిన్న కళ్లేరివద్ద ఒక రోడ్డుకు, సహకార గిడ్డంగికి ప్రారంభోత్సవం జరుపుతూ ఈ సంగతి విశదం చేశారు.

బస్సు మార్గాలను అందఱివారిగా జాతీయం చెయ్యటం ప్రభుత్వ విధానమని శ్రీ కామరాజు తెల్పారు.

కాంగ్రెస్ మహిళాసభ సన్మానసంఘం

హైదరాబాదు, మే 19: కాంగ్రెసు మహిళాసభ సన్మానసంఘం సమిష్టి కార్యదర్శులుగా శ్రీమతి కమలసంజీవరావు, శ్రీమతి రాజామణిదేవి వచించారు.

కేంద్రపాలిత ప్రాంతాలు

జులై 1 న మంత్రివర్గాలు ఏర్పడే సూచన

న్యూఢిల్లీ, మే 18 కేంద్రపాలిత ప్రాంతాలుగా ఉన్న హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురాలలో జులై 1 వ తేదీన ప్రజా ప్రభుత్వాలు ఏర్పాటు కాగలవని తెలియవచ్చింది.

ఈ ప్రాంతాలలో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతీయ మండలులను శాసనసభలుగా మారుస్తున్నారు.

ప్రతి ప్రాంతానికి ముఖ్యమంత్రి నాయకత్వాన మంత్రి మండలి ఏర్పాటై పరిపాలనాధికారికి సలహా ఇస్తుంది.

కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ స్వతంత్ర రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించే బిల్లును పార్లమెంటు ఇటీవల ఆమోదించి ది.

ఈ చట్టానికి అప్పుడే రాష్ట్రపతి ఆమోదం లభించింది.

రోడ్డు రవాణా కు వేతనమండలి

సూచనకు కేంద్రకార్మిక శాఖ తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 19: రోడ్డురవాణా పరిశ్రమకు జాతీయవేతనమండలిని (వేజ్ బోర్డు) ఏర్పాటుచేయాలనే సూచనను కేంద్ర కార్మికశాఖ తిరస్కరించింది.

దేశమొత్తంమీద యీ పరిశ్రమలో 10 లక్షలపై చిలుకునివారున్నట్లు అంచనా వేయబడ్డది కనీసపు వేతనాలచట్టం కింద విధులు కాని కార్మికులకు అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల, కనీసవేతనాలు యిదివరకే నిర్ణయం ఉన్నదుని కార్మికశాఖ తెలిపినట్లు తెలుస్తున్నది.

ఇద్దరు బ్రూనీ తిరుగుబాటు నాయకుల వధ:

బ్రూనీ, మే 18: బ్రిటిష్ సైనికులు యిక్కడికి సమీపంలో జెలేగిగా రుపికి యుద్ధంలో యిద్దరు బ్రూనీ తిరుగుబాటు వాదులను వధించినట్లు, రిపబ్లిక్ పట్టుకున్నట్టు సైనిక ప్రతినిధి ఇరవు తెలియజేశారు.

పట్టుబడ్డ వారిలో లగ్రాజేతి రెండవ యిద్దరు తిరుగుబాటు వాదులున్నారు.

వరంగల్లు సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

కొత్తధాన్యం కొనుగోలుకు ఏర్పడిన అవాంతరాలు

ప్రభుత్వ విధానంపై రోశయ్య విమర్శ: బియ్యం సేకరణ విఫలమయ్యే ప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 19

"ఇదివరలోని వాగ్దానమునకు భిన్నముగా నేడు రెండవపంట ధాన్యాలను సేకరించడానికి ప్రభుత్వం అడ్డంకులు తెలుపుతున్నందున రాష్ట్రంలో బియ్యం సేకరణవిధానము విఫలమయ్యే పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇందువల్ల మిల్లర్ల వద్ద బియ్యంనిల్వలు పెరిగిపోతున్నందున రైతులు మరింత ఇబ్బందులకు లోనుకావలసివస్తుందని భావించబడుతోంది.

అసలు పరిస్థితి ఇది కాగా దేశములో బియ్యం కొరత ఏర్పడిందని మిలుటు అన్నింటిని ప్రభుత్వము స్వాధీనము చేసుకొన వలసివస్తుందనే కేంద్రప్రణాళికా సంఘ్రి శ్రీ నందా ప్రకటించడము రాష్ట్రములోని మిల్లర్లకు అత్యంత ఆందోళన కలుగచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైసు మిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య తెలియజేశారు.

ఈ ప్రకటనవల్ల మిల్లర్లు ధాన్యం కొనడానికిజంకుతున్నారని తద్వారా రైతులకు మిల్లర్లకు స్థిరత్వము వల్ల అవకాశము లేదని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి తమ వాగ్దానాన్నిగూర్చి ఎదిగిన ప్రశ్నకు శ్రీ రోశయ్య ఇలా జవాబు చెప్పారు: "ఈ సంవత్సరము జనవరినుండి పిలిచినవారికు 2½ లక్షల టన్నులను సేకరించి కేంద్ర ప్రభుత్వానికి స్వాధీనముచేశాము. ఇప్పటికి సుమారు 1 లక్ష 52 వేల టన్నులు పంపాము. మిగిలిన సమకూడ గూడా పూర్తిగా ఇవ్వడానికి సిద్ధముగా వున్నాము. అయితే కేంద్రము తరఫున సేకరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగులు ఈ విషయంలో చాలా ఆలస్యము చేస్తున్నారు. రెండవపంట రాగానే బంగారు తీగెలు తీసుకుంటామని ప్రభుత్వము గతంలో మాట ఇచ్చింది.

కాని నేడు తీసుకొనలేకపోతే ఉద్యోగులు ఇష్టపడటములేదు, అంటే నీటిని తీసుకోవడము లేదని వారు అనితముగా చెప్పకు డా ఇంకా అక్కడ్కడ ఇవ్వమని అడుగుతున్నారు. అక్కడ్కడ ఇవ్వ కొంతమందివద్ద స్వచ్ఛముగా వుంటే వుండవచ్చునుగాని దానిగురించి సేకరణ జరుగకపోవడము అనుచితము. మాట ఇచ్చిన ప్రకారము ప్రభుత్వము తీసుకుంటుందిగదా అని మిల్లర్లు బంగారుతీగెలుకొని నిల్వచేశారు. దాని లోపల వారి వద్ద నిల్వలు పెరిగిపోయాయి. ఇప్పుడు వీరిని తీసుకొనకపోవడమువల్ల మిల్లర్లు రైతులనుంచి ధాన్యమును కొనుగోలు తగ్గించారు. అందువల్ల రైతులు ఇబ్బందులకు లోనుకావలసివస్తున్నది.

అసలు పరిస్థితి ఇది ఇదివుండగా బియ్యం లేదని, కంట్రోళ్లకుకూడా సిద్ధంగావాలని శ్రీ నందా ప్రకటించారు.

భారత్‌కు భారీగా ఆయుధ సహాయం లభ్యంచేస్తాను

బౌల్స్ అభయం: ఆసియాలో సమబల స్థాపనకు ఇది అవసరమని విశదీకరణ

వాషింగ్టన్, మే 19

చైనానుంచి కొత్త దాడిని ఎదుర్కొనేందుకై అమెరికా భారత్‌కు భారీగా సైనిక సహాయం చెయ్యవలెనని శ్రీ చెస్టర్ బౌల్స్ నేడిక్కడ పేర్కొన్నారు.

భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన శ్రీ బౌల్స్ రేడియో టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు చైనా నుంచి దాడిజరుగగలదని భారత్ ఆందోళన చెందుతున్నదని, అటునైపు (అనగా చైనా ఆక్రమణలోవున్న ప్రాంతంవైపు) సంచలనం, సంచారం జాస్తీగా వున్నదని, యుద్ధసన్నాహాలుగా వాటిని ఉదహరించవచ్చునని అన్నారు.

భారత్‌కు ఆయుధ సహాయంపై బ్రిటన్, అమెరికాలు త్వరలోనే ఒక నిర్ణయం చెయ్యనున్నట్లు లండన్‌నుంచి వర్తమానం అందింది.

గత డిసెంబర్‌లో న్యూఢిల్లీలో అమెరికా అధ్యక్షుడు కెనెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మిక్మిలన్‌మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఆయుధ సహాయవిధానాలను యింకాసమన్వయం చెయ్యవలసి వున్నట్లుకూడా తెలియవచ్చింది.

శ్రీ బౌల్స్ తన ప్రసంగంలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు.

"స్వతంత్ర భారత్‌పై దాడిజరిగితే, చైనాతో యుద్ధంలో భారత్ నిమగ్నమైవుంటే ఇప్పటికంటె చాలా పెచ్చుపెన్నాలను భారత్ యుద్ధరంగంలోకి దించగలదని భావించవచ్చు.

"ఆసియాలో అణ్వస్త్రరహిత రాజ్యాంమధ్య సమబలాన్ని సాధించడంలో భారత్ సహాయపడగలదు. అయితే అది ఒక్కక్షణంలో అకస్మాత్తుగా జరిగేది కాదు.

చైనా పరిస్థితిని భారత్ సమగ్రంగా తెలుసుకొంటూ వున్నది; గ్రహిస్తూవున్నది. భారత్ మాతో అమితమైన త్రిప్తి వుంటున్నది

"భారత్‌కు సహాయం లభ్యమయ్యేటట్టు, తగినంత సహాయం లభ్యమయ్యేటట్టు చూస్తాను; తప్పక చూస్తాను"

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో జపానీయులతోను, జర్మనీలతోను పోరాడేందుకు భారతదేశం 47 డివిజన్ల సైన్యం నిర్మించినట్లు శ్రీ బౌల్స్ పేర్కొన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా అజిత్‌సింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 19: హైదరాబాదు కార్పొరేషన్ కమిషనర్‌గా శ్రీ లోకనాథ్ సింగ్ స్థానే శ్రీ అజిత్‌సింగ్ నియమితులైనారు. శ్రీ లోకనాథ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ ఉపకార్యదర్శిగా నియమితులైనారు.

బాష్పవాయు ప్రయోగం

గయానాలో సమ్మెదార్లపై

జార్జిటౌను, బ్రిటిష్ గయానా మే 19: నిన్న ఇటల ప్రదర్శన కొనసాగుతున్న కొంతమంది సమ్మెదార్లను చెల్లాచెదురు చేయటానికి పోలీసులు కనీసం 15 సార్లు బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది. వారు కమ్యూనికేషన్ మంత్రి, శ్రీ గ్లాడ్‌స్టోన్ విల్సన్, సమ్మె వ్యతిరేకులను అటకాయించటానికి స్ట్రీటుకు నిలిచే ప్రాంతంలో గుమిగూడారు. పోలీసులకు, వారికి జరిగిన సంఘర్షణలో 9 మంది గాయపడ్డారు. ప్రభుత్వ కార్మిక సంబంధాలశాఖను వ్యతిరేకిస్తూ కార్మికులు సమ్మెను జరుపుతున్నారు.

జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి
(స్థాపితం: 1937)
సంపూర్ణ ఉత్తర దేశయాత్ర,
బదరీ - కాశ్మీరు సహా
టూరిస్టు కేరేజి స్పెషల్ ప్రోగ్రాం
17-6-1963 తేదిని బయలుదేరును.
కాశీ - బదరీ - కాశ్మీరు - గోకర్ణం - తిరుపతి
వగైరా 45 క్షేత్రములు, 52 రోజులు
3 వ తరగతి టిక్కెట్టు 2 వేళల భోజనం
కాశ్మీరు బస్సుచార్జీలతో సహా రు. 300/- మాత్రం
పూర్తి వివరములకు:
కె. యల్. యన్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి.
SWASTIK

ఇస్కో
మీకు నాజూకు అయిన గేర్‌లు కోసి ఇవ్వగలవు
స్పర్ గేర్‌లు, వర్మ్ వీల్స్, సింగిల్ హెలికల్ గేర్‌లు - బహు చక్కగా అచ్చిరంగా కోసి ఇవ్వడం నిపుణులైన పనివారి సహకారంతోను, అధునాతన యంత్ర పరికరాల వినియోగంవల్ల సాధ్యమైంది. కావలసిన ఇవ్వగల బ్లాంక్స్‌మీద తయారుచేసి కూడా ఇవ్వగలము. మేముకూడా ఉత్పత్తి చేస్తున్నాము.
ఉత్పాదక శక్తి
స్పర్ గేర్‌లు మరియు వర్మ్ వీల్స్
నర్మ్యులర్ పిచ్ 1¾"
మోడ్యూల్ 12
డయామెట్రిక్ పిచ్ 2
మేక్సిమమ్ డయామీటర్ 5'
మేక్సిమమ్ హాబింగ్ డయామీటర్ 8"
హెలికల్ గేర్‌లు
హెలిక్స్ యాంగిల్ 10°, 30°, 45°, 60°
వర్కింగ్ డయామీటర్ 60", 44", 30", 16".
IISCO
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కం. లిమిటెడ్.
సేల్స్ డిపార్టుమెంటు, 12, ఇసస్ రో, కలకత్తా-1.
మెనేజింగ్ ఏజెంట్లు: మార్టిన్ బర్న్ లిమిటెడ్, మార్టిన్ బర్న్ హౌస్, కలకత్తా-1.
బ్రాంచీలు: న్యూ ఢిల్లీ, బొంబాయి, కాన్పూర్, పాట్నా
దక్షిణ ఇండియాలో ఏజెంట్లు, ది సౌత్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ కం. లిమిటెడ్, మద్రాసు-1
IIC-90 TB

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ వైశాఖ
బు॥ త్రయోదశి

1963 సం॥ మే 21 మంగళవారం
సూ॥ త్రయోదశి సా 4-54; అశ్విని సా. 6-27 వర్జ్యం వ. 2-55 ల 4-20 కు.
బు॥ చతుర్దశి మే 22 బుధవారం
బు॥ చతుర్దశి వ. 1-10 భరణి వ. 3 33 వర్జ్యం రా. 2-8 ల 3-33 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపర యప్రియము తన మనంబునకగు దా
ఒరులకు నవి సేయతునికి
కరాయణము పరమధర్మవిభముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ వైశాఖ
బు॥ త్రయోదశి
మంగళవారం

భోస్లా సలహా

భారత ఇంజనీర్ల వ్యవస్థ 43-వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రఖ్యాత ఇంజనీరు ప్రస్తుతం ఒరిస్సా గవర్నరు అయిన డా॥ భోస్లా కొన్ని ముఖ్యమైన సలహాలు తెచ్చారు. ఆయన స్వయంగా అగ్రశ్రేణి ఇంజనీరు అవడంచేత ఈ ఇంజనీరింగు నైపుణ్యా సాధన విషయంలో మన లోపాలు ఏమిటో వారికి తెలిసినట్లు సామాన్యజనానికి తెలియవు. అయితే ఇంతకాలం ఆయన కేంద్రం జలవిద్యుత్ సంఘం అధ్యక్షుడుగావుండి నప్పుడే ఈ విధమైన సూచనలు చేయలేకపోయారా అంటే ఆలోచించి వుండవచ్చు. ఇప్పుడు భోస్లా ఇంజనీర్ల విషయంలో ఏసూచనలు చేస్తున్నారో వాటినే పూర్వంకూడా చాలాసార్లు చేసి వుంటారు. ఆయనేకాదు; ఇతర ప్రముఖ ఇంజనీర్లుకూడా చేసి వుంటారు. ఏకారణాలచేతనో ప్రభుత్వం ఆ సూచనలను అంతగా పట్టించుకొని వుండలేదు.

దేశంలో కొత్త పరిశ్రమలు కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నప్పుడు వాటికి సమూనాలు తయారుచేసే ఇంజనీర్లు చాలా అవసరం. మొదటి ప్రణాళిక ప్రారంభ సమయంలో ఈ సమూనాలు తయారుచేసే ఇంజనీర్లు ఆ జేబు మంది లేరని గ్రహించినప్పుడు అప్పటినుంచే ఇందుకు కొంత కృషిచేసి వుండవలసింది. శాస్త్రసాంకేతిక జ్ఞానానికి సంబంధించి ఎన్నో పరిశోధన సంస్థలకు పునాదులు వేయడం, పనులు జరిపిస్తూ వుండడం సాగుతున్నప్పుడు సమూనాలేక, డిజైన్ల, ఇంజనీరింగు తాలూకు పరిశోధనలకుకూడా ఒకసంస్థను ఎందుకు నెలకొల్పలేదా అనిపిస్తుంది. తక్కిన సంస్థలువున్నా లేకపోయినా డిజైన్లకుసంస్థ లేకపోవడంవల్ల దేశం ఆ విషయంలో చాలావరకు విదేశాలమీద, ఇతర దేశాల సాంకేతికులమీద అధికంగా ఆధారపడడం, వారు వస్తేనేగాని పనులు జరగని పరిస్థితులు ఏర్పడడం మొదలైన పరిస్థితులు ఏర్పడినవి. ఇందువల్ల ధన వ్యయమేగాక దేశపరిస్థితులను ఎరిగి డిజైన్లు తయారు చేయగల సమర్థులైన ఇంజనీర్లు లేని లోపం కూడా ఏర్పడుతుంది. అందుకే డా॥ భోస్లా తమ ప్రసంగంలో ఈ విషయమై అతి వివరంగా మాట్లాడారు. ఇందుకు ధనాభావం కారణమని చూపిస్తారేమోనని అందుకు తగిన సమాధానం చెప్పారు; ఈ విదేశీ సలహాదార్లకు చెల్లించే మొత్తంలో ఏకొద్దిభాగాన్ని జాగ్రత్తగావాడుకున్నా ఇట్టివ్యవస్థ ఏర్పాటుకు వీలు కల్గుతుందని సూచించారు. దేశంలో ఇంజనీరింగు విద్యల పరిశోధనను ప్రోత్సహించకపోవడంవల్ల కలిగే నష్టం ఏమిటో కూడా వారు వివరించారు. ఆయన ఈ సందర్భంలో చెప్పినదాన్ని బట్టి చూస్తే మనదేశంలో ఇంజనీరింగు విద్యలలో సాగుతున్న పరిశోధన ఆచరణలోకి రాక, వృథా అవుతున్నట్లు గోచరిస్తుంది.

శ్రీ భోస్లా చెప్పినట్లు తృతీయ ప్రణాళికలో విద్యుదుత్పత్తి, ప్రాజెక్టులు, పరిశ్రమలు వీటికి కేటాయించిన మొత్తంఎంతో పరిశీలిస్తే ఇంజనీర్లు నిర్వహించవలసిన కార్యభారం ఎంతో కూడా అభివ్యక్తమవుతున్నది. ఈ కార్యభారం ఇంత పెద్దదికావడం చేతనే దేశంలోఇంజనీర్ల కొరత ఏర్పడుతున్నది. ఈ కొరత ఇట్లా వుండగా ఇంజనీరింగు పరీక్షలు ఇచ్చినవారికి సరిగాఉద్యోగాలు లభించనిస్థితి కూడా వున్నది. ఇందుకు కారణం ఏమిటో ప్రభుత్వానికే తెలియాలి. ఇంజనీర్లు చదివిన చదువుకు జరుగుతున్న పనులకు సంబంధం లేకపోవడమో, లేక మరి ఏ ఇతరకారణమో అయివుండాలి. లేకపోతే దేశంలో ఈ స్థితి ఇట్లా వుండదు. కాబట్టి ప్రభుత్వం ఇతర ఇంజనీరింగువ్యవస్థలు ఇది ఈవిధంగా ఎందుకు జరుగుతున్నదో పరిశీలించి లోపాలను పరిష్కరించుకోవాలి.

ఇంజనీరింగు విద్య అభివృద్ధికి ప్రభుత్వం ఎంత పని చేస్తున్నదో దాదాపు అంతపనినీ భారత ఇంజనీర్ల వ్యవస్థ వారుకూడా చేస్తున్నారు. ఇంజనీరింగు కళాశాలలు తక్కువగా వున్నందువల్ల, వాటిల్లో అందరికీ "సీట్లు" దొరకడం కష్టమైనందువల్ల ఈ వ్యవస్థ వారు నిర్వహిస్తున్న పరీక్షలు - ఏ. ఎం. ఐ. ఇ మొదలైనవి - దేశానికి ఎంతో ఉపయోగకరంగా పరిణమిస్తున్నాయి. ఈ పరీక్షలలో నెగ్గిన ప్రముఖులైన ఇంజనీర్లు దేశంలో చాలామంది వున్నారు. అయితే పరీక్షలకు పోయేవారు అధ్యయనం విషయంలో కొన్నికష్టాలు ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇంజనీర్ల వ్యవస్థ స్వయంగా పాఠశాలలు నడిపితే కార్యభారం కొంత తేలిక కావచ్చునేమో.

ప్రణాళికా పద్ధతి అభివృద్ధి దృష్ట్యానే గాక, దేశరక్షణ దృష్ట్యా కూడా ఇంజనీర్ల అవశ్యకత ఇప్పుడు మరీఅధికం అవుతున్నది. రక్షణ పరిశ్రమలు అభివృద్ధిచెందాలన్నా, అందుకు కొత్తపరిశ్రమలను నెలకొల్పుకోవాలన్నా ఇప్పుడున్న ఇంజనీర్లు చాలరు. ఆ దృష్టితోనే ఇంజనీరింగు కాలేజీలలో ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకోడానికి నిర్ణయాలు జరిగాయి; ఇంతమాత్రం చేత చాలదు. దేశంలో ఏకోవిధంగా ఇంజనీరింగు విద్యలలో కొంత పరిశోధన జరుగుతున్నది. ఈ పరిశోధనలో కూడా కొంత అవ్యవస్థ వున్నట్లు తోస్తుంది. దేశం అంతకు ఒక కార్యక్రమాన్ని వేసుకొని ప్రణాళికా పద్ధతిని అనుసరించే అభివృద్ధి అవసరాలకు ఎట్టిపరిశోధనలు అవసరమో తెల్సుకొని కార్యక్రమం నిర్వహించాలి.

దివినుంచి భువికి:

వ్యోమగామి కూపర్ దర్శించిన అద్భుతాలు

హూస్టన్ లూ లూ, మే 19: వ్యోమగామి గార్డన్ కూపర్, భూమిచుట్టూ జయప్రదంగా 22 సార్లు చుట్టివచ్చినపిమ్మట నేడు తిరిగి అమెరికా గడ్డమీద కాలుపెట్టారు. ఆయన హిక్ హాక్ వైమానికబల స్థావరానికి చేరుకున్నప్పుడు దాదాపు 1500 మంది స్వాగతం చెప్పారు. వీరిలో కూపర్ కుటుంబంలోనివారు గూడా ఉన్నారు.

ఆయనను సముద్రంనుంచి ఉద్ధరించిన కీయర్ సార్జి అనే వాహకనౌకనుంచి అమెరికా నౌకాబలానికి చెందిన హెలికాప్టర్ ఒకటి తీసుకొని వచ్చింది.

పసిఫిక్ సేనాని అడ్మిరల్ హారీ డి. ఫెల్ట్ కూపర్‌పతి శ్రీమతి, టూడీకూపర్‌ను, ఇద్దరు కుమార్తెను కూపర్‌వద్దకు తీసికొనివచ్చారు. శ్రీ కూపర్ వారిని ఆలింగనం చేసుకున్నతరువాత, సైన్యము పురప్రముఖులుకలిపి గవర్నర్ జన్‌బరన్స్ అధ్యక్షతలో ఏర్పాటుచేసిన సన్మానసభకు కొనిపోబడ్డారు.

"మేము నిన్ను 'కమాయ్‌నా'—హవాయ్ పుత్రుడుగా పరిగణిస్తాము" అని గవర్నర్ బరన్స్ మేజర్ కూపర్‌తో అన్నారు. నజాకీ కూపర్ జక్కపోమా నివాసి. దీనికి మేజర్ కూపర్ సమాధానం చెబుతూ "ఇదంతా అద్భుతంగా ఉంది. ఇంతటి ఘనసన్మానం జరుగుతుందని నేను ఎన్నడూ అనుకొని ఉండలేదు" అన్నారు.

తన మెడచుట్టూ అలంకరించబడిన పూలమాల బరువుతో ఆయన భుజాలు దాదాపు క్రుంగిపోయాయి. ఈ మాలలు కనీసం 11 పౌన్లకు తక్కువలేకుండా తూకం ఉంటాయని అంచనా వేశారు.

చైనాపై కూపర్ పరిభ్రమణ: విషయాలగోపన

తమ నౌకాన అంతరిక్షపరిభ్రమణంలో చైనామీదుగా ఎగిరినప్పుడు మేజర్ కూపర్ దర్శించిన విషయాలు "గోప్యంగా" ఉంచబడతాయని తెలుస్తున్నది.

భారరహితమైన నీటిబిందువులు కూపర్ పేటిక కుటూటా ఆవరించినట్లు నిన్న వెల్లడి చేయబడ్డది.

ఈ బిందువులు మేజర్ కూపర్ ఫ్లైట్‌సూట్‌నుంచి కారినవి. వాటివల్ల ప్రమాదంకంటె బాధే ఎక్కువగా ఉన్నట్లు అనిపించింది.

ఈ నీటిబిందువులను పట్టుకోటానికి మేజర్ కూపర్ చేతిరుమాలును ఉపయోగించారు. దానితో ఆయన ముఖం తుడుచుకున్నారు. ముందు ముందు అంతరిక్షయాత్రికులు వెళ్లే వ్యోమనౌకలుకూడ అదనంగా కొన్ని చేతిరుమాళ్లను అట్టే పెట్టుకోవటం అవసరమని ఆయన సూచించారు.

కేప్‌కానవరాల్ వద్ద కూపర్

తరువాత కొంతసేపటికి మేజర్ కూపర్ కేప్‌కానవరాల్‌కు చేరుకున్నారు.

కూపర్ నిర్ణీత సమయంకంటె ఒక గంట ముందు గా వచ్చినందువల్ల ఆయనకక్కడ స్వాగతం చెప్పటానికి 200 మందికంటె ఎక్కువమంది లేకపోయారు.

ఏ. యఫ్. పి. యిలా యీ విధంగా వ్రాస్తున్నది.

తన అంతరిక్షయానసమయంలో ఆకాశం నిర్మలంగా ఉన్నందువల్ల తాను అధివసించి వున్న పేటికనుంచి భూమిమీద పరిసరాలను ఇచ్ఛితంగా గుర్తించగలిగానని కూపర్ చెప్పారు.

తన రాకెట్‌ను ప్రయోగించినప్పుడు అదురులు అంతగా ఆనిపించలేదని, స్వయంగా పేటికలో తనరేడియోమీదుగా "విదీ విదీ" భాష ఒకటి వినపడం కావటం తాను విన్నానని ఆయన వెల్లడించారు.

తనఆటో మాటిక్ కంట్రోల్ వ్యవస్థ చెడిపోవటంవల్ల తనకు వచ్చిన సమస్య ఏదీ లేదన్నారు.

ఈ కంట్రోల్‌వ్యవస్థ పనిచేయటంలేదన్న సంగతి, కూపర్ 19 పరిభ్రమణాన్ని ముగించిన 31 నిమిషాల 20 సెకండ్ల తరువాత మొదటిసారిగా తెలియచ్చింది.

ఆటోమాటిక్ కంట్రోల్‌వ్యవస్థ చెడిపోయినట్లు గ్రహించిన తరువాత ఆయన యిక చేతులతో యంత్రాలను కంట్రోల్ చేయటం మొదలుపెట్టారు.

వాతావరణంలోకి తిరిగి ప్రవేశించేముందు కూపర్, తన పేటిక ఉన్నకోణాన్ని తనిఖీ చేశారు.

వాతావరణంలో కూపర్ పునఃప్రవేశం అనుకున్నదానికంటె సులభంగా జరిగింది. పేటికలో తాను నిర్వర్తించిన పనులన్నిటికీ యిది అత్యంత మనోజ్ఞంగా కనిపించింది.

సుస్పష్టంగా కనిపించిన ఆస్ట్రేలియా నగరాలు

అమెరికన్ శాస్త్రజ్ఞుల కొన్ని సందేహాలు వ్యక్తంచేసి పునఃపునఃటికి, భూమిమీద అనేక వివరాలను తాను స్పష్టంగా గుర్తించగలిగానని, ముఖ్యంగా ఆస్ట్రేలియా కోస్తాలోని అనేక నగరాలు ఎంతో స్పష్టంగా కనిపించాయని మేజర్ కూపర్ చెప్పారు.

చెదురుమదురుగాదున్న యిళ్ళనే కాకుండ, రోడ్లు, పొగగొట్టాలు, రోడ్ల మీద ప్రయాణం చేస్తున్న కొన్ని లారీలు కూడ విశదంగా కనిపించాయన్నారు. ముఖ్యంగా అమెరికా, బ్రెజిల్ మీదుగా ఎగిరినప్పుడు పేటిక చక్కగా మాడాలిగానన్నారు.

కక్ష్యనిస్సు చైనానుగురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ కనిపించేటంత సుబోధకంగా ఆదేశం పొందగల్గిందని కూపర్ తెలిపారు. చైనామీదుగా ఎగిరినప్పుడు గోప్యమైన సైనిక విషయాలవేటనీ తాను దర్శించకపోయానని నగరాలు భౌగోళికస్వరూపాన్ని మాత్రం పోల్చుకోగలిగానని ఆయన తెలియచేశారు.

చైనా భూభాగంలో ఏదైనా ఫోటో తీశారా? అన్న మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ తనవద్దనున్న ఒక టెలిస్కోప్ కేమెరాతోనూ మొత్తం నాలుగు కెమేరాలతోను ప్రవేశించుచున్నట్లు కదాచితుగా లోగడ తాను తీసిన ఫోటోల తీయదగినవాటిని ఫోటోలు తీశానని ఆయన చెప్పారు.

మద్రాస్‌కు ఉపరాష్ట్రపతి రాక

నగరంలో నాలుగు రోజులు మకాం

మద్రాస్, మే 19: ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ నేటి సాయంత్రము భారత వైమానికదళము విమానములో ఇక్కడికి విచ్చేశారు. సరిగా సాయంత్రం 6 గంటలకు విమానము మీనంబాక్కము విమానాశ్రయంలో దిగింది.

గవర్నరు శ్రీ బిష్ణురామ్ మేధీ, ఆర్థిక మంత్రి శ్రీ యం. భక్తవత్సలం, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. కె. చెట్టూరు ఉపరాష్ట్రపతికి స్వాగతము చెప్పారు.

గవర్నరు, శ్రీ భక్తవత్సలం పూలమాలలు వేసి ఆధికార, అనధికార ప్రముఖులను డాక్టర్ జకీర్‌హుస్సేన్‌కు పరిచయంచేశారు. ఆ తరువాత గవర్నరుతో కలిసి ఉపరాష్ట్రపతి రాజభవన్‌కు వెళ్లిపోయారు.

డా. జకీర్‌హుస్సేన్ గౌరవార్థము గవర్నరు రాత్రి విందుచేశారు.

విమానాశ్రయంలో వీడ్కోలు

హైదరాబాద్, మే 19:

ఉపరాష్ట్రపతి నిన్న బయలు దేరి మద్రాస్ వెళ్లారు. వారిని సాగనంపడానికి గవర్నరు ప్రభుగోస్ కూడా విమానాశ్రయానికి వచ్చారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి. గురు మూర్తి, శ్రీ కె. వి. రంగారెడ్డి, పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి, శ్రీ డి. డి. ఇటాలికూ, శ్రీ అక్బర్ ఆలీఖాన్, కరమల్లాఖాన్ ఉపరాష్ట్రపతికి వీడ్కోలు ఇవ్వటానికి వచ్చిన వారిలో వున్నారు.

ఆంధ్రకుమారి ఉపరాష్ట్రపతి రెండుగంటల సేపు రాజభవన్‌లో పుర ప్రముఖులను కలుసుకున్నారు. సరీయ అక్బర్ హైదర్ జంగ్, జస్టిస్ హసన్ వెళ్లారు వెళ్లివచ్చారు.

ఉదయం ఉపరాష్ట్రపతి కింగ్‌కోఠీలో నైజాంను కలుసుకొని వారితో అరగంటసేపు కాలం గడిపారు. కైరాబేగం కుమారుని వివాహానికి హాజరయ్యారు.

మాస్కో, మే 19: ఫ్రాంసు — పశ్చిమ జర్మనీలు చేసుకున్న సహకార ఒడంబడికలో యుద్ధ సంకల్పం కలిగించు సోవియట్ రష్యా ఒక నిందన వ్రాసి తన్ని ఫ్రాంసుకు అందజేసింది. పశ్చిమ జర్మనీకికూడా ఇలాంటిదానినే పంపింది. దీని వివరాలను టాస్ వార్తా సంస్థ నేడు ప్రచురించింది.

పర్షియన్ రాజవంశానికి చెందిన అమూల్య ఆభరణాలు

ఇరాన్ ప్రభుత్వానికి అతిథులుగా వెళ్ళివారంతా వజ్ర వైడూర్యాలతో శోభిల్లే కిరీటాలను చర్రవర్తికి చెందిన ఇతర అమూల్య ఆభరణాలను తప్పనిసరిగా తిలకించి వస్తారు. ఈ అమూల్య సంపద సంతటినీ రెండు భవనాలలో భద్రపరచి వుంచారు. నాదిర్ షా సింహాసనం, మణులు, కిరీటాలు ఇరాన్ జాతీయ వస్తు భాండాగారంలో దాచబడి వున్నాయి. దీనికి సమీపంలో ఉన్న గులెస్తిన్ రాజభవనంలో నెమలి సింహాసనం సమూనా, తదితర వస్తువులను దాచారు.

వీటి విలువ రు 50 కోట్లు ఉంటుంది. ఇందులో వేలకొలది వజ్రాలు, కెంపులు. పచ్చలు ఉన్నాయి. వీటిలో అమూల్యమైనవి రెండు ఉన్నాయి. అందులో ఒకటి చుట్టూ వజ్రాలు తాపడంచేసిన పచ్చ. ఇది ప్రపంచంలోకల్లా పెద్దమణి అని చెబుతారు. రెండవది "దార్య - ఇ - నూర్" (కాంతి సాగరం) అనే పేరుగల 188 కారట్ల వజ్రం.

ఈ అమూల్య వస్తుసంచయంలో నాలుగు అద్భుతమైన కిరీటాలు ఉన్నాయి. అందులో మిక్కిలి ఖరీదైనది 1926 లో గత చక్రవర్తి పట్టాభిషేకం కొరకు వజ్రాలు, పచ్చలు, నీలాలు, ముత్యాలు పొదిగి తయారు చేసిన పహ్లేవీ మకుటం, ప్రస్తుత చక్రవర్తి దీనిని పట్టాభిషేకంనాడు ధరిస్తారు. కుటుంబ కారణాలవల్ల వారి పట్టాభిషేకాన్ని వాయిదా వేశారు. ముత్యాలతో పగిషీ చేసిన దుస్తులు, పూర్తిగా వజ్రాలతో తాపడం చేసిన ఒక గజం పొడవు కరవాలం, బంగారు పటకా, బంగారు రాజదండం—వీటన్నిటినీ కూడా అనట చూడవచ్చును. మిగతా కిరీటాలలో 18 వ, శతాబ్దంనాటి ఆగా మహ్మద్ షా కిరీటం, దవ్వల తురాయి, ముత్యాలతో అలంకరింపబడిన ఫతే ఆలీషా కిరీటం, పారిస్‌లో తయారైన షా పజరుద్దీన్ కిరీటం ఉన్నాయి.

వీటన్నిటికన్నా అమూల్యమైన మరొక వస్తువు కంటు. అది 2 అడుగుల వ్యాసం కల భూగోళం. ఈ భూగోళంలో ఖండాలను సూచించే రేఖల చుట్టూ వెలలేని మణులను తాపడం చేశారు. మణులు పొదిగిన చిన్న స్తంభంమీద అది నిలబడి ఉన్నది. ఈ భూగోళంలో మొత్తం 51366 మణులు ఉన్నాయి. దాని బరువు 3656.4 గ్రాములు (సుమారు 7 పౌన్లు) దీనిని రు. 40 లక్షల వ్యయంలో గత శతాబ్దంలో షా పజరుద్దీన్‌కోసం చేశారు. వారిపద్ధతుపై వడి లర్నాలంలోనే దీనిని తయారు చేశారు. తర్వాత వారు స్వయంగా కొన్ని మణులను అందులో తాపడం చేయించారు. వాటితో కలుపుకుని ఇప్పుడీ భూగోళం రు. 2 కోట్ల 40 లక్షల ఖరీదు చేస్తుంది. భూగోళంలో సముద్రానికి వచ్చుటకు, ఇంగ్లండు ఫ్రాన్సులకు వజ్రాలను ఇరాన్‌కు వైడూర్యాలు, భారత దేశానికి ఇంద్రనీలాలు, ఆఫ్రికాకు కెంపులను పొదిగారు. ఇరాన్ రాజధాని టెహరాన్‌ను సూచించే వజ్రం ఒక బెలూచిస్థానీయునికి చిక్కిన ఆఫ్ఘన్ రాజకుడ్య దొరికింది. అతడు దానిని రెండవ తాహ్‌మాస్ప్ షాకు బహూకరించారు. దేవుడెవడో పట్టాన్ని సూచించే స్థానంలో ఒక కెంపును పొదిగారు. ఈ కెంపును 18 వ శతాబ్దిలో చక్రవర్తి ఆగా మహ్మద్ షా షారుల్ అనే వంశకుని వద్దనుండి తాకుచ్చుకున్నారు.

ఈభవనంలోనే ఒక గాజు పెట్టెలో లోకప్రసిద్ధమైన నాదిర్‌షా, సింహాసనం ఉంచబడి ఉన్నది. ఈ సింహాసనం వజ్రాలు పచ్చలతో ధగధగలాడుతూ ఉంటుంది. ప్రస్తుత చక్రవర్తి తండ్రి 1926 లో పట్టాభిషేకంనాడు కూర్చున్నది ఈ సింహాసనంమీదనే.

ఈ భవనం సమీపంలో గులెస్తాన్ ప్యాలెస్ ఉన్నది. అది ఇప్పటి వస్తుప్రదర్శనశాలగా ఉన్నది. దీనిని 19 వ శతాబ్దంలో ఫతే ఆలీషా (1797—1834) పరిపాలనా సమయంలో నిర్మించారు. ఇది విశేషం కారాలతో కూడిన సుందర భవనం.

ఇందులో చిత్రపటాలూ, తివాసీలు, వివిధ కళాఖండాలు ఉన్నాయి. వాటిలో అమూల్యమైనవి బహు చక్కనివి కొన్ని ఉన్నాయి. ఈ భవనంలోనే షా గ్రంథాలయం ఉన్నది.

శ్రీ స్వాతి

ఈ గ్రంథాలయంలో వెలకట్టలేని కొన్ని వ్రాతప్రతులు ఉన్నాయని తెలుస్తున్నది.

వీటన్నిటిని మించినది ప్రఖ్యాత నెమలి సింహాసనం. ఇరాన్ రాచ సంపదకు చెందిన రెండు సింహాసనాలలో ఏ ఒక్కటీ కూడా అసలైన నెమలి సింహాసనం కాదంటారు. గులెస్తాన్ ప్యాలెస్‌లోని నెమలి సింహాసనం నాదిర్‌షా 1739 లో భారతదేశంనుండి తీసుకుని వచ్చిన అసలు నెమలి సింహాసనానికి నకలు అంటారు. ఈ నకలు నెమలి సింహాసనానికి బంగారు పూత పూయబడి ఉన్నది. వజ్రాలు, కెంపులు మున్నగు అమూల్య మణులతో దీనిని అలంకరించారు. సింహాసనం, ఏడు కాళ్ళ మీద నిలబడి వున్నది. సింహాసనం ఎక్కటానికి రెండు మెట్లు ఉన్నాయి. ఇవి కూడా మణులతో అలంకృతమై ఉన్నాయి. ఆనుకుని కూర్చునే చైపున పక్షత్రాకృతిలో వజ్రాలను పొదిగారు. పక్షత్రానికి రెండు వేపులా ఆ కొనన ఈ కొనన మణులను పొదిగిన రెండు పక్షులు రెండూ పరస్పరాభిముఖంగా నిలబడి ఉన్నాయి. అయితే ఈ సింహాసనంలో చక్రతంకాని నెమలి కాని కానరాదు.

గులెస్తాన్ ప్యాలెస్‌లో తైమూరు, ఆగా మహ్మద్‌షా ఖడ్గాలు, వజ్ర వైడూర్యాలతో పొదిగిన సఫావిద్ రాజుల ఆయుధాలు 18 వ శతాబ్దంలో ఫ్రాన్సు చక్రవర్తి లూయిస్ ఫిలిప్పీ ఇరాన్ చక్రవర్తి కిచ్చిన నగిషీంతో కూడిన వస్త్రాలు, చక్రవర్తి షా అబ్బాస్ ధరించిన కవచాలను ఇచట చూడవచ్చును.

ఈ వస్తు ప్రదర్శన శాలలో బరోపె రాజుల కానుకగా ఇచ్చిన అందమైన అనేక పింగాణీవస్తువులు ఉన్నాయి. రష్యా చక్రవర్తి షా పజరుద్దీన్‌కు బహుకరించిన రెండు అందమైన బల్లలు, నిజమైన బంగారం పూత పూయబడిన రెండు కుర్చీలను కూడా ఇచట చూడవచ్చును. వీటిలోకంకు ఉపయోగించిన పింగాణీ వస్తువులు ప్రాచీన స్వదేశీ పింగాణీ వస్తువులన్ కూడా చూడగలము. ప్రాచీనకాలంలో ఇంటి శాస్త్రజ్ఞులు జగోళపరిశోధనకు వినియోగించిన పరికరాలు, తదితర ప్రాచీన వస్తువులను కూడా ఇచట సందర్శించవచ్చును.

కొద్ది సంవత్సరాలక్రితం షా శక్తివంతుడైన ఒక ఇరాన్ జమీందారు కుమార్తె సోరయా ఎస్ఫాండియారీస్‌ను వివాహం చేసుకున్నారు. ఆమెకు షా 2½ కోట్ల రూపాయిల విలువైన ఆభరణాలను పెట్టారు. వారి పెళ్ళి దుస్తులను పేరు మోసిన పారిస్ వారి ఉయర్ తయారుచేశారు. 30 గజాల వెండి పోగుల వస్త్రం, 6000 వజ్రాలు, 1½ లక్షల చెమ్కీ బిళ్ళలు, 20000 వెల్లని ఈకలతో ఈ దుస్తులను తయారు చేశారు. పెళ్ళి కానుకలుగా బ్రిటిష్‌రాజు, రాణి క్రోవ్వత్తులను పెట్టుకునే వెండి వస్తువును, సౌదీ అరేబియా రాజు లేత రంగు మణులతో తయారు చేసిన నెక్లెసును రష్యా ప్రధాని స్టాలిన్ వజ్రాలు తాపడం చేసిన వజ్రాల వాచీలను, ఆంగ్లో ఇరానియన్ చమురు శుద్ధి కంపెనీ వారు 5 రక్షల పోస్లను ఇచ్చారు.

అయితే దురదృష్ట వశాత్తు 1960 లో వారి వివాహ బంధనం తెగిపోయింది. సోరయా రాణికి సంతానం కలుగని కారణంగా విడాకులు జరిగాయి. సోరయా విడాకులిచ్చి వెళ్ళిపోతున్నప్పుడు తనతోపాటు 200 దుస్తులతో నిండిన 80 సూటుకేసులను, రు. 1 కోటి 30 లక్షల ఖరీదుచేసే నగలను తీసుకుని వెళ్ళారు.

షా సింహాసనానికి వచ్చినప్పుడు వారికి సంక్రమించిన అస్తి 40 కోట్ల రూపాయి లకుమించిన రాబడిని తెచ్చిపెట్టే 2000 పైచిలుకు గ్రామాలు. ప్రజల కందరికీ దేశ సంపదను సరి సమానంగా పంచిపెట్టే ఉద్దేశంతో గత కొద్ది సంవత్సరాలలో వారు తమ జమీందారు రైతులకు పంచిపెట్టారు. ఒక భూస్వామికి ఒక గ్రామం గరిష్ఠ పరిమితి చొప్పున భూములు కలిగి ఉండేందుకు వారిచేత ఒక చట్టాన్ని ప్రవేశపెట్టారు.

అభ్యుదయకరమైన ఇటువంటి చర్యలను తీసుకున్నప్పటికీ, షాకు ప్రజాదరణ తగ్గలేదు. మితవాదులు దగ్గరనుండి తీవ్రవాదులవరకు వారికి బలమైన శత్రువులు ఉన్నారు. షా ప్రవేశపెట్టిన సంస్కరణలు షా దుర్మార్గుడైన నియంత అని ఎలుగెత్తి చాటుతున్నవి. తను వాదాన్ని ఎక్కడ గారికి ఎగురవేస్తాయోనని కమ్యూనిస్టుల భయం. తమకు చెడ్డరోజులు దగ్గర కొస్తున్నాయని మితవాద భూస్వాములు బెంగ. దశాబ్ద కాలం క్రితం డా. మొసాడెగ్ తీవ్రవాద పక్షప్రభుత్వం వాత పడకుండా షా రోమ్‌లో తల దాచుకోవలసి వచ్చింది. తర్వాత షాకు అనుకూలురైన మితవాద పక్ష నాయకులు తిరిగి ప్రభుత్వానికి రావటంలో షా క్షేమంగా తిరిగి స్వదేశానికి రాగల్గారు. కానైతే ఇప్పుడు ఏ దిశనుండి అపాయం రానున్నదో షాకు తెలియదు.

ఏదైనప్పటికీ ఇరాన్ చక్రవర్తి పైజల్‌కు పట్టిన గతి తనకు పట్టబోదని వారు కృతనిశ్చయంతో ఉన్నట్టు పత్రికా వార్తలు వెల్లడి చేస్తున్నాయి. అకస్మాత్తుగా ఏదైనా అపద ముంచుకుని వస్తే, తొందరగా తప్పించుకుని పారిపోటానికి వారు తగ్గ ఏర్పాట్లను చేసుకున్నట్టు 1960 ఆగస్టులో ఒక బ్రిటిష్ పత్రిక వ్రాసింది. ఇప్పుడు సాదాబాదులోని వారి వేసవి భవనంచుట్టు 24 గంటలు అప్రమత్తతతో వేచి యుండే మూడు జెట్ యుద్ధ విమానాలు ఉంచారు. అకస్మిక దాడినుండి షా దంపతులను రక్షించటానికి ఈ భవనం సమీపంలో నిర్మించిన ప్రత్యేక మార్గాన్ని సాంకులు, ఆయుధాలతో నిండిన కార్లు కాపలా కాస్తున్నాయి.

పై దేశానికి ఉడాయించటానికి వీలుగా టెహరాన్ విమానాశ్రయంలో రాచ కుటుంబ సభ్యుల దుస్తులను, వెంటేవి ఉన్ని దుస్తులను, కళా ఖండాలను దాచి ఉంచారని ఈ పత్రిక వ్రాసింది. అటువంటి అత్యవసర పరిస్థితికైనను వారు జెనీవా సమీపంలోని కాంచెస్ లో ఎత్తయిన గోడలుకల ఒక భవనాన్ని కట్టుబట్టమైన భద్రతా చర్యలతో సర సిద్ధం చేసి ఉంచారనితెలుస్తున్నది.

ఇటువంటి పరిస్థితి వచ్చే అవకాశం బహుదూరంలో ఉన్నది. అయినా ఇరాన్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి, తీవ్రమైన తిరుగుబాటును అణచివేయటానికి షా తాను చేయగలిగిన దంతా చేశారన్న యాపత్తు ప్రపంచానికి తెలుసును.

లేఖలు

కంట్రోల్సు-ప్రభుత్వము

అయ్యా!

ప్రభుత్వం, ఏ ఉద్దేశ్యంతో, ఏ ప్రయోజనం ఆశించి కంట్రోల్సు ప్రవేశపెడుతున్నదో కాని, వాటివల్ల ఆశించిన ప్రయోజనం సిద్ధించకపోగా, అనర్థాలు, దుష్ఫలితాలు కలుగుచున్నవి. ఇటీవల కరకరకాల వస్తువుల మీద కంట్రోలు విధించారు. అటువంటి వాటిలో సిమెంటు ఒకటి. దానిమీద కంట్రోలు విధ్రరచిన అనంతరం, ప్రజల అవసరాలకు కావలసినవంత లభ్యం కాకపోగా, దానిధర రెట్టింపుపైన అయింది. వస్త్రముల మీద వాటి అమ్మకపుధరలు ముద్రించి వాటిపైన కూడ ఒక లక్షమైన కంట్రోలు విధించారు. కాని ప్రజలకు కనీసం ఒక్క మీటరు గుడ్డయినా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు లభ్యము. అవుటలేదు. ఏ కారణం వల్ల నైనా జానీండి బంగారంకూడా ఈ విధానానికి గురైంది. అందువల్ల ప్రభుత్వానికి ఆశించిన లాభం సిద్ధించకపోగా, దానివల్ల ప్రజానీకం ఎన్నో ఇబ్బందులకు గురైంది. లక్షలాది బంగారపు పనివారి నెర్పిన నిరుద్యోగ పిశాచం తాండవిస్తూ వున్నది. వారు జీవనోపాధి పోయింది. అంతేకాకుండా మధ్యతరగతి ప్రజలు వారికి అత్యవసరమైనప్పుడు నగల తాకట్టుమీద ఋణం సేకరించుకొనే అవకాశం కూడా మృగ్యమైంది. తర్వాత చక్కెరపై కంట్రోలు వచ్చింది. అంతవరకు ఎంతో విరివిగా సరసమైన ధరలకు లభ్యమవుతున్న సంచదార ఒక్కసారిగా అంతర్ధానమైనది. దానిధర విపరీతంగా పెరిగింది. ఇలా కంట్రోల్సు విధానం పూర్తిగా విఫలమైనది.

కంట్రోలుకు సంబంధించిన చట్టం చేయగానే ప్రభుత్వ బాధ్యత తీరిపోదు. తను ప్రవేశపెట్టిన చట్టాలు, ఎంతవరకు ఆచరణ అవుతున్నాయో ప్రభుత్వము విధిగా పరిశీలించి చూడుకోవాలి. విఫలం అయిన కంట్రోల్సువలన ప్రజలు అంతకు ముందు లేగుచుండిన కష్టనష్టాలకు గురి అవుతున్నారు. ఇని విధంగా కావటానికి ప్రజల అవసరాలకు తగినంత సరుకు పోవుట నిగులుతోంది. కొంతమందికి అది మిగలడం లేదు. ఈ అధనపు నాలుగు రూపాయలు పోలుసేలు పిల్లర్ల

ఇరాన్ - భారత దేశాల చిరకాల సంబంధాలు

డా॥ రాధాకృష్ణన్ వివరణ: తెహరాన్‌లో రాష్ట్రపతికి ఘనస్వాగతం

తెహరాన్, మే 18: రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌కు నేడు ఇక్కడ అంజదియా స్టేడియంలో ఘనమైన స్వాగతం లభించింది.

ప్రజలు ఎంపిన నగరపాలక సంఘాధ్యక్షుడు శ్రీ షఫీసీ సమర్పించిన ఒక కానుకను స్వీకరించడానికి డా॥ రాధాకృష్ణన్ బాల్కనీలోకి రాగానే, జనం హర్షధ్వానాలు మిన్నంటాయి.

తెహరాన్‌లో డా॥ రాధాకృష్ణన్ కార్యక్రమాల ఛాయాచిత్రాలుగల ఒక ఆల్బమ్‌ను కూడా నగరపాలక సంఘాధ్యక్షుడు ఆయనకు సమర్పించారు.

శ్రీ షఫీసీ తమ ప్రసంగంలో డా॥ రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్తయేకాక, రాజనీతిజ్ఞుడని అభివర్ణిస్తూ, వారిపట్ల భారతదేశంపట్ల ఇరాన్ ప్రజల ఆదరాభిమానాలకు సద్భావానికి చిహ్నంగా ఈ కానుకను సమర్పిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రపతి స్టేడియంకు రాగానే ఉభయ దేశాల జాతీయగీతాల ఆలాపన జరిగింది.

అంతకుముందు డా. రాధాకృష్ణన్ శైవిక వందనం స్వీకరించారు. ఒక ఇరానియన్ బాలిక ఆయనకు పుష్పగుచ్ఛం సమర్పించింది.

ఇరాన్ వ్యాయామ విద్యా సంస్థ అధిపతి జనరల్ అబ్బాస్ ఖజద్ పాషా, నగరపాలక సంఘాధ్యక్షుడు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. ఇరాన్ క్రీడా కారులతరఫున జనరల్ ఖజద్ పాషా, పురప్రజల తరఫున నగరపాలక సంఘాధ్యక్షుడు ఆయనకు కానుకలు సమర్పించారు.

డా॥ రాధాకృష్ణన్, ప్రసంగిస్తూ, తెహరాన్ పౌరులు అదరాభిమానాలతో తమకు ఇచ్చిన ఘనస్వాగతానికి కృతజ్ఞత వెల్లడించారు.

భారత – ఇరాన్‌దేశాల ప్రజలు కొన్ని శతాబ్దాలకు పూర్వం ఒకే కుటుంబానికి చెందిన వారే, ఆ తరువాత కాలంలో వారు వేరే పోయినా "మనసంబంధాలు మనం ఎప్పుడూ నిల్పుకుంటూనే ఉన్నాము"నీ ఆయన అన్నారు. "మనం తమవారు చరిత్ర మొత్తంమీద అతి క్లిష్టమైన యుగంలో ఉన్నాం. ఎన్నో దేశాలు స్వాతంత్ర్యం సముపార్జించుకున్నాయి. ప్రజల జీవనప్రమాణాలను రాత్రికిరాత్రి పరిచేయడానికి ప్రజాయుగమని కూడా భావించవలసి ఉంటుంది."

ఇరాన్‌లో నిర్మాణాత్మక పలురకాల పరిశ్రమలు, ఫ్యాక్టరీలమధ్యనూ డా॥ రాధాకృష్ణన్ ఆనందం వ్యక్తంచేశారు.

అభివృద్ధిపథంలో పురోగమిస్తున్న దేశాలకు విశేషవంతమైన బాధ్యతలున్నాయి, నిర్దుష్టమైన పరిపాలనా యంత్రాంగం, అర్థిక, సామాజిక రంగాలలో ప్రజలకు సమానావకాశాలు అవసరమని డా॥ రాధాకృష్ణన్ సూచించారు.

స్టేడియంలో కార్యక్రమం పూర్తి అయ్యాక, డా॥ రాధాకృష్ణన్, వ్యాయామ ప్రదర్శనను క్రీడాకారుల కవాతును తిలకించారు.

ప్రధాని డా॥ అసదుల్లా ఆలం తమ గౌరవార్థం ఇచ్చిన విందుకు హాజరు కావటంతో నేటికి డా॥ రాధాకృష్ణన్ కార్యక్రమాలు సమాప్తమయ్యాయి, రేపు ఆయన ఇరాక్‌కు బయల్దేరి వెడతారు.

ఇరాన్ పత్రికల స్వాగతం

అధికారపూర్వకంగా డా॥ రాధాకృష్ణన్ కొనసాగిస్తున్న పర్యటనకు ఇరాన్ పత్రికలు విశేషమైన ప్రచారం ఇస్తున్నాయి.

ఇరాన్‌లో వెల్లా అత్యధిక ప్రచారం కల "ఇత్లాత్" అన్న పత్రిక "భారత దేశానికి, ఇరాన్ రెండిటికీ సంపాదకీయం వ్రాస్తూ, భారత–ఇరాన్ దేశాలమధ్య సన్నిహిత సంబంధాలు, ఇతోధిక సహకారం ఉండవలసిన అవసరాలను నొక్కి చెప్పింది. స్నేహభావంతో ఇరుగు పొరుగు రాజ్యాలు అధికారులు ఇంటి పర్యటనలు పూనుకొనటంవల్ల అలక్ష్యం నెలకొనకుండ సూచించింది.

మొన్న 16 వ తేదీన విజయవాడలో తెలుగు ఫిల్మ్‌తారల ఉత్సవాన్ని మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ప్రారంభించినప్పటి చిత్రం; ప్రఖ్యాత సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావు పరిచయవాక్యాలు చెప్పారు.

మదరాసు వార్తలు

కాంగ్రెసు మహిళా కార్యకర్తల సదస్సు

మద్రాసు, మే 16: తమిళనాడు కాంగ్రెసు సంఘం మహిళా విభాగంవారు రాష్ట్రంలోని కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సభ దస్సును తేనాంపేట కాంగ్రెస్ గ్రౌండ్స్‌లో రేపటి నుండి మూన్నాళ్లు జరుపుతున్నారు. ప్రతి రోజు రెండు సమావేశాలు జరుగుతాయి. రాష్ట్ర శాసనసభ, పరిషత్, లోక్‌సభలలో సభ్యత్వమున్న మహిళలు, తదితర ప్రముఖులు ఈ సదస్సుకు హాజరయి వివిధ విషయాలపై ఉపన్యసిస్తారు. గత 15 ఏండ్లలో మద్రాసు ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము సాధించిన అభివృద్ధిని సమీక్షించడము, నిర్మాణాత్మక కృషిలో పురోగమించడానికి మహిళా కార్యకర్తలను ప్రేరేపించడము ఈ సదస్సును నిర్వహించేయడంలోని ముఖ్యోద్దేశము.

తిరువన్నామలై ఉప ఎన్నిక:

మద్రాస్, మే 17: శాసనసభకు తిరువన్నామలై నియోజకవర్గమునుండి జరుగనున్న ఉపఎన్నికకు శ్రీ పి. పి. షణ్ముగంను పార్టీ అభ్యర్థిగా పంచాయతి రని (ద్రవిడమున్నేట్ర కజగము) నాయకుడు శ్రీ సి. యన్. అన్నాదురై నేడు ప్రకటించారు.

డి. యం. కె. సర్వసభ్య సమావేశం

మద్రాస్, మే 17: ద్రవిడ మున్నేట్ర కజగము కార్యనిర్వాహక, సర్వసభ్య సమావేశాలు జూన్ 6 నుండి మూడురోజులపాటు ఇక్కడ జరుగుతాయి. కార్యవర్గ సమావేశము 6 వ తేదీన సర్వసభ్య సమావేశము 7, 8 తేదీలలో జరుగుతాయి.

డా॥ రఘువీరామృతికి సంతాపం

మద్రాస్, మే 17: కారు ప్రమాదం వలితముగా అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు డాక్టరు రఘువీరా మృతికి ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ జి. యజ్ఞనారాయణ సంతాపము తెలియజేస్తున్నారు.

"డాక్టరు రఘువీరా ముక్కలు తిరిగిన రాజకీయవేత్త. లోచూపు, విషయ పరిజ్ఞానము గలవారు. భారత దేశము ఎడల వారు ప్రేమ అపారమైనది. వారి మృతివలన భారత రాజకీయ రంగమునలో తీరనిలోటు ఏర్పడింది" అని శ్రీ యజ్ఞనారాయణ తమ సంతాప సందేశములో తెలియజేశారు.

థీచర్లను అపహాళన చేసే సినిమాల నిషేధం!

మద్రాస్ మహాసభ అభ్యర్థన

కోయంబత్తూర్, మే 18: ఉపాధ్యాయ వృత్తిలోనివారిని అవమానించటానికిగాని లేదా వారి భావాలను గాయపరచటానికిగాని ఉద్దేశింపబడిన నాటికలను సినిమాలను నిషేధించవలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ మదరాస్ రాష్ట్ర 53 వ విద్యావిషయక మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అధ్యక్ష నాటకాలు సినిమాలలో ఉపాధ్యాయులను అవహేళన చేయటం పరిపాటి అయిందని పేర్కొంటూ అలాంటి భావం కనుగుణంగా ప్రజలలో రేకెత్తించడానికి మహాసభ ఆందోళన వ్యక్తంచేసింది.

వాతావరణం

మద్రాస్, మే 19: అరేబియా సముద్రదీవులు, శేలం, కొస్తా మెట్టూర్‌లలో స్థానికముగాను, మిగతా ప్రాంతములో చెదురుగాను ఇరుగుముతోగూడిన వర్షము పడవచ్చును.

మద్రాస్‌లో సాయంత్రం లేదా రాత్రిలో ఉరుములతోకూడిన జల్లుపడే సూచనలు వుంది. అత్యధికోష్ణం 42 డిగ్రీలు రెండు దినములలో సమోదు అయింది.

నెల్లూరులో సంజీవరెడ్డి జన్మదినోత్సవం

నెల్లూరు, మే 19: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జన్మదినోత్సవం నేడు ఇక్కడ జిల్లా పరిషత్ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ యన్. చంద్రశేఖరరెడ్డి సహకార బ్యాంకులో జరిపించారు. సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

"కృష్ణదేవరాయలు మాదిరిగా పరిపాలించి రాయలనాటి కీర్తిని నిలబెట్టుతున్నారు"ని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ పి. సిద్దయ్యనాయుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డిగార్ల చిత్రపటాలను ఆవిష్కరించారు.

శివాలయం, రంగనాథస్వామి, వేణుగోపాలస్వామిదేవాలయం, శృంగేరి, పుష్పగిరిమఠాలలో పూజలు జరిపించి, వారు పంపిన పుష్పమాలలతో చిత్రపటాలను అలంకరించారు. ఈ పటాలను జిల్లా పరిషత్ కార్యాలయంలో వుంచుతారు.

ముఖ్యమంత్రిని ఆయుర్వేది పద్మాలు పదిన శ్రీయుతులు బదిగురువారెడ్డి, పాలూరు వానుమత్ జానకిరామశర్మ, మాదర్లు రామకృష్ణయ్య, శివారెడ్డి, సేమురెడ్డి, దుర్వురామ భారతి, ఆకిలి మల్లికార్జునశాస్త్రులకు కశ్మీరుశాలువా కప్పి సన్మానించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు పరిషత్ తాత్కాలిక అధ్యక్షులు పట్టాలు ప్రదానం చేశారు. శ్రీ చంద్రశేఖర రెడ్డి వందనసమర్పణచేశారు. (సమ. వి.)

రాజధాని వార్తలు

చిల్లర వర్తకులకు పంచదార

టోకు వర్తకుల సంఘం ఏర్పాట్లు

హైదరాబాద్ మే 19: జంట నగరాల్లోని పంచదార టోకు వర్తకుల సంఘం నగరములోని ప్రతి ప్రాంతములోని, చిల్లర వర్తకులకు, పెద్ద మొత్తము వాడకము దార్లకు సక్రమంగా సరుకు అందేందుకుగాను కొన్ని ఏర్పాటు చేశారు.

ఈ ఏర్పాట్లు వివరించి ప్రతి టోకు వర్తకుడు చిల్లర వర్తకుల, పెద్ద వాడకము దార్ల జాబితాను తయారుచేసి నిర్దేశిత పన్ను విధింపు పత్రాలను చూపించి కోటా కార్డులను పొందవలసిందిగా కోరారు.

జంట నగరాల్లో దాదాపు 1100 చిల్లర వర్తకులు, 200 హోటళ్లు, మిఠాయి దుకాణాలు వున్నాయి. వీరందరికీ ఇప్పుడు కార్డులిస్తారు. హోటళ్లసంఘంద్వారా కోటా కార్డులు హోటళ్లకు టోకువర్తకులద్వారా మరల ఇస్తారు. వారు ఏదో ఒకచోటనుంచే తీసుకోవలసి వుంటుంది.

ఈ చిల్లర వర్తకులకు, పెద్ద వాడకము దార్లకు కోటాకార్డులు రెండు ప్రకారులు ఇస్తారు. ఒకటి నారదగ్గర, రెండవది టోకు వర్తకునిదగ్గర వుంటుంది. ఈ కార్డులో మొత్తము కోటా ఎప్పటికప్పుడు ఎలత ఇచ్చిందీ నమోదు చేస్తారు.

ఒకచోటనుగా విలునుబట్టి సరుకుకొనే చిల్లర వర్తకులు, పెద్ద వాడకముదార్ల విషయంలోకూడా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు.

అమరవాణి ప్రచారక సమితి 'ఆరంభ' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 18: అమరవాణి ప్రచారకసమితి 1963 ఫిబ్రవరిలో నిర్వహించిన 'ఆరంభ' (సంస్కృత) పరీక్షలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు.

(1) సర్వసభమః నెం 5 శ్రీమతి సతంగి సావిత్రి (హైదరాబాద్).

(2) విశేషగాగ్యతః 6 13 16 22 24 53.

(3) ప్రథమశ్రేణిః 8 9 11 12 14 17టు20 23 25టు30 32టు34 38 42 49 50 52.

(4) ద్వితీయశ్రేణిః 3 4 15 21 31 35 36 41 43 టు 45.

తృతీయశ్రేణిః 1 2 39 40 47.

మే 19 తారీఖున కేంద్ర వ్యవస్థాపకులకు మార్కుల వివరాలు పంపుతారు.

ఆయుర్వేద వైద్యపరీక్షలు

హైదరాబాద్, మే 17, తాత్కాలికముగా రిజిస్టరయిన వైద్యముల నిమిత్తము జరిగిన 6, 7 తేదీలలో విజయవాడ విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి కడపలలో పరీక్షలు జరుగుతాయని ఆంధ్ర ఆయుర్వేద మండలి ప్రకటించారు. దరఖాస్తును మే 31 వరకు అపరాధరుసుముతో జూన్ 6 లోగ పంపవలెను.

స్వల్పవ్యవధి బి.ఇడి. కోర్సులు

ఉపాధ్యాయులకు జీతం రాహితి ఉపసంహారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: అల్పవ్యవధి బి.ఇడి. కోర్సులకు పాతవ్య అధ్యాపకులకు ఈసారినుంచి పూర్తి జీతాలు ఇచ్చే పద్ధతిని రాష్ట్ర విద్యాశాఖ ఉపసంహరిస్తున్నది.

అందువల్ల ఈ కోర్సుకుపోయే అధ్యాపకులు ఇకనుంచి స్వంతఖర్చులతో ఈ శిక్షణను పొందవలసి వుంటుంది.

ప్రాచ్యభాషా సంస్థ ఉపరాష్ట్రపతి సందర్శనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మే 18: ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ నేటి ఉదయం 'ద్రైరత్నలమాల్' (ప్రాచ్యభాషాసంస్థను, దాని అనుబంధసంస్థ ఇస్లామిక్ సాంస్కృతికకేంద్రాన్ని సందర్శించారు.

ఉపరాష్ట్రపతి ఉర్దూలో మాట్లాడుతూ ఈ ప్రాచ్యభాషాసంస్థకు మధ్యప్రాచ్య ఆఫ్రికన్ రాజ్యాలలో గొప్పపేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఈ సంస్థ బాలాజీ ఆ దేశాలతో భారత సంబంధాలు సన్నిహితమయ్యాయని చెప్పారు. ఈ సంస్థ సేవను వారు కొనియాడారు.

ప్రారంభంలో సంస్థ డైరెక్టర్, కార్యదర్శి డా. ఎం. ఏ. ఖాదీఖాన్ ఉపరాష్ట్రపతిని అభ్యర్థించారు.

ఉపరాష్ట్రపతి సంస్థ ముద్రణాలయాన్ని కూడా సందర్శించారు. వారికి డ్రైరత్నాలు ప్రసరణలైన వాడాగు వున్నకాలను బహూకరించారు. ఉపరాష్ట్రపతి ఆసఫియా రాష్ట్రగ్రంథాలయాన్ని సందర్శించారు. అవటవారు తెలుగు, తమిళం, అరబిక్, పర్షియన్, సంస్కృతభాషల్లో వ్రాయబడివున్న అతి ప్రాచీన వ్రాతలను చూశారు. తర్వాత వారు ఆ గ్రంథాలయం నిర్వహిస్తున్న బాల విభాగాన్ని సందర్శించారు.

ఇతటమంది వారు సాలార్‌జంగ్ వస్తుసదర్శనశాలకు సియాదియా గ్రంథాలయానికి వెళ్లారు. తర్వాత రాజభవనం చేరుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం మే 25 శనివారం 10 గంటలకు కౌన్సిల్ సభామందిరంలో సమావేశమౌతుంది.

ఉపరాష్ట్రపతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 18: నిన్న ఉదయం ఉపరాష్ట్రపతి, డా. జాకీర్‌హుస్సేన్ హైదరాబాదుకు వచ్చారు. రాజభవనంలో నిడిదివేశారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి విందునగ్రహించారు. ఇరువురు పలుదిన విందులో పాల్గొన్నారు. పశ్చాత్తాపం వారు ఆంధ్ర మహిళాసభ కొత్తభవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తర్వాత తెలుగుతారల ఉత్సవానికి హాజరయ్యారు.

ఆంధ్ర మహిళాసభ ఏర్పాటుచేసిన విందుకాలక్షేపం, విందులకు వారు హాజరయ్యారు.

తొందరపాటు మంచిదికాదు

హిందీ అమలుపై రఘునాథ రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, మే 19: కేంద్ర ప్రభుత్వములోని నాయకులు హిందీ సమస్యను దూరదృష్టితో పరిష్కరించడము లజనరమని పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి నేడు హెచ్చరించారు.

హిందీయేతర ప్రాంత ప్రజలపై హిందీ విషయంలో బలవంతము ఏమీ వుండదంటూ ప్రధానమంత్రి, దేశీయ వ్యవహారాలమంత్రి హామీలు ఇచ్చిన మరుక్షణమే భారత ప్రభుత్వ సచివాలయంలో ఇకనుంచి డ్రాఫ్ట్‌లు, నోట్సు హిందీలో జరగాలని ఉత్తర్వులు ఇవ్వడయి విచారకమని ఆయన అన్నారు. హిందీ వాదులు తమ తొందరపాటు వలన హిందీకి వ్యతిరేకులు కాని వారిని కూడా వ్యతిరేకులుగా మారుస్తున్నారన్నారు.

అధికార భాషాబిల్లు శుక్రవారం 3 రోజుల హిందీకి తోడు ఇంగ్లీషు వాడవచ్చని వుంది. ఈ షరతులో వాడిన భాషలోఏమును అనరాగా తీసుకొని హిందీవాదులు తొందర చూపుతున్నారని ఆయన చెప్పారు.

హిందీ పరిపాలనా భాష అయ్యేముందు హిందీ రాష్ట్రాలలోని విద్య విద్యాలయాల్లో బోధనాభాషగా అనుసరించాలని అప్పుడుగాని సరిగా వాడకములోకి రాదని శ్రీ రఘునాథరెడ్డి చెప్పారు.

"భాష ఏదైనా కొన్ని ప్రత్యేక పరిస్థితులలో వృద్ధి అవుతుంది. అందుకు ముందుగా వివిధ రాష్ట్రాలలో సమమైన ఆర్థికాభివృద్ధి జరగాలి. సామ్యవాద వ్యవస్థ ఏర్పడుటకు పరిస్థితులు పరిపక్వమై వుండాలి. లేకపోతే వుత్పత్తుల ద్వారా హిందీని అమలు జరుపుటకు జరుగుతున్న యత్నాలను తేలెత్తి చూపడములో అసమంజసము ఏమీలేదు. ఈ యత్నము ఎల్లా వుంటుందంటే దేశవిభజనకు దారితీసిన ముస్లింలీగు ద్విజాతి సిద్ధాంతానికి స్వయం నిర్ణయాధికార సూత్రము అమలు జరిపినట్లుగా ఒక మంచి పనికి చెడ్డమార్గము త్రొక్కినట్లుగా వుండగలదు" అని చెప్పారు.

సికింద్రాబాద్ కిరాణా వర్తకుల సంఘం

అధ్యక్షులుగా శిర్వాం సత్యనారాయణ ఎన్నిక

హైదరాబాద్, మే 19: కిరాణా జనరల్ వర్తకులు నిన్న సమావేశమై 'సికింద్రాబాద్ చిల్లరధాన్యము, కిరాణా వర్తకులసంఘం' అనే పేరుతో ఒక సంఘం ఏర్పాటుఅయింది.

శ్రీ శిర్వాం సత్యనారాయణగుప్త అధ్యక్షులుగా ఎన్నికైనారు. గిరియపల్లి నరసింహులు, రికార్డింగ్ ఉపాధ్యక్షులుగాను; శ్రీ తేలుకుంట రమణయ్య ప్రధాన కార్యదర్శిగాను; శ్రీయుతులు ఎర్రం లక్ష్మీనారాయణ; జిలగం ఈశ్వరయ్య సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికైనారు. 16 మంది నిర్వహణ కమిటీసభ్యులుగా ఎన్నుకున్నారు.

వాడకముదార్లకు మన్నువులను సరసమైన ధరలకు అందుబాటుచేయుటకు సంఘం కృషి చేయగలదని నూతన అధ్యక్షుడు శ్రీ శిర్వాం సత్యనారాయణగుప్త వెల్లడించారు.

ఆరోగ్య భీమాసంస్థ ప్రాంతీయ కార్యాలయం

హైదరాబాదు, మే 19: ఉద్యోగుల ఆరోగ్యభీమా కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయం హిల్ ఫోర్టు రోడ్డు, సైదాబాద్, హైదరాబాద్ 22లో 'ఆదాయ్'(5-9-23) అనే భవనంలో తీసుకున్నారు. ప్రధాన కార్యాలయము ఈ మాదిరి భవనములోకి త్వరలోనే మారుతుంది. ఇప్పుడు కావడిగూడా రోడ్డు, ముషీరాబాద్‌లోవున్న భవనములోకూడా కొన్ని కార్యాలయాలు వుంటాయి.

ఇంజనీరింగ్ విద్యలో మార్పులు అవసరం

డా॥ ఖోస్లా సూచన: బెంగుళూరులో ఇంజనీర్ల మహాసభకు ప్రారంభోత్సవం

బెంగుళూరు, మే 19: నానాటికి వృద్ధిచెందుతున్న దేశ అవసరాలను తీర్చేందుకు ప్రస్తుతం అమలులోవున్న విజ్ఞానశాస్త్ర, ఇంజనీరింగ్ విద్యావిధానంలోను, పెంపుదలనీ చెప్పారు. అందువల్ల ఇంజనీరింగ్ వృత్తి ప్రమాణాన్ని అభివృద్ధిపరచేందుకు జాగ్రత్తగా ఆలోచించి స్వల్పకాలికవిద్య, శిక్షణ కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప వేదికపైనుండి వుద్బోధన చేస్తూ ఇంజనీర్ల వందిన అనుభవాన్ని దేశానికి లభించజేసే సమన్వయకు ఇంజనీర్లనందరినీ పరిశీలించాలని కోరారు.

దేశం ఈనాడు ఎదుర్కొంటున్న మహత్తరమైన సమస్యల పరిష్కారానికి తమ విజ్ఞానాన్ని, నిపుణతను, ప్రతిభను వినియోగించాలని ఇంజనీర్లకు ఆయన విజ్ఞప్తిచేశారు.

పబ్లిక్‌వర్క్స్‌శాఖామంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రతినిధులకు స్వాగతంచెయ్యగా ఇంజనీర్లు ఒకరినొకరు సందర్శించుకుని వివిధ ప్రాజెక్టుల నిర్మాణంలో ఈనాడు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించేందుకు తగు మార్గాలు సూచించడానికి ఈమహాసభ చక్కని అవకాశం కల్పిస్తున్నదన్నారు" ఇంజనీరింగ్ విద్యాప్రమాణాన్ని అభివృద్ధిపరచే విషయం మీరు చర్చించగలరనీ, సమస్తఉన్న ఇంజనీరింగ్ సిబ్బందిద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు తగు సూచనలు చేయగలరనీ నేను ఆశిస్తున్నాను" అనికూడా ఆయన అన్నారు.

శాస్త్రజ్ఞులు హోదాలో ఇంజనీరింగ్ విద్యలో ఆధునిక పరిణామాలను అవగాహన చేసుకునే వారనీ, వివిధ ప్రత్యేక రంగాలలో కలుగుతున్న సత్వరాభివృద్ధి దృష్ట్యా ఇప్పుడు వదు వుచాలటం లేదనీ చెప్పారు. అందువల్ల ఇంజనీరింగ్ వృత్తి ప్రమాణాన్ని అభివృద్ధిపరచేందుకు జాగ్రత్తగా ఆలోచించి స్వల్పకాలికవిద్య, శిక్షణ కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప వేదికపైనుండి వుద్బోధన చేస్తూ ఇంజనీర్ల వందిన అనుభవాన్ని దేశానికి లభించజేసే సమన్వయకు ఇంజనీర్లనందరినీ పరిశీలించాలని కోరారు.

దేశం ఈనాడు ఎదుర్కొంటున్న మహత్తరమైన సమస్యల పరిష్కారానికి తమ విజ్ఞానాన్ని, నిపుణతను, ప్రతిభను వినియోగించాలని ఇంజనీర్లకు ఆయన విజ్ఞప్తిచేశారు.

పబ్లిక్‌వర్క్స్‌శాఖామంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రతినిధులకు స్వాగతంచెయ్యగా ఇంజనీర్లు ఒకరినొకరు సందర్శించుకుని వివిధ ప్రాజెక్టుల నిర్మాణంలో ఈనాడు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించేందుకు తగు మార్గాలు సూచించడానికి ఈమహాసభ చక్కని అవకాశం కల్పిస్తున్నదన్నారు" ఇంజనీరింగ్ విద్యాప్రమాణాన్ని అభివృద్ధిపరచే విషయం మీరు చర్చించగలరనీ, సమస్తఉన్న ఇంజనీరింగ్ సిబ్బందిద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు తగు సూచనలు చేయగలరనీ నేను ఆశిస్తున్నాను" అనికూడా ఆయన అన్నారు.

భారత ఇంజనీర్లసంస్థ 43 వ వార్షిక మహాసభను నేటి ఉదయం ఇక్కడ ప్రారంభిస్తూ పరిశోధనా కృషి అత్యంత సమన్వయపూర్వకమైన ప్రాతిపదికపై కొనసాగాలని డా. ఖోస్లా తెలియజేశారు. విజ్ఞానశాస్త్ర పరిశోధనకు, ఇంజనీరింగ్ పరిశోధనకు మధ్య సమన్వయం ఉండాలని చెబుతూ, దానివల్ల కొత్తగా కనుగొన్న విషయాలను వినియోగించుకొనటంలో కలుగుతున్న ఆలస్యం తగ్గుతుందన్నారు.

ఇంజనీరు, ప్రణాళికాంశయితగాను, నిర్వాహకుడుగాను, నిర్మాతగాను, ఘనవిజయగాను వ్యవహరించగలగాలని పాధ్యమైనంత తక్కువ కాలంలో కనీసఖర్చులో ఉత్తమ ఫలితాలు సాధించవలసిన బాధ్యత అతనిమీద ఉన్నదనీ డా॥ ఖోస్లా విశదంచేశారు.

మహాసభకు 500 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు.

డా॥ ఖోస్లా ప్రణాళికా సంఘ సభ్యుడు డా॥ ఎం. ఎస్. థాకర్‌కు మహాసభ ఇంజనీర్ల సంస్థలో గౌరవసభ్యత్వం కల్పించింది. ఇదివరలో డా॥ ఎం. విశ్వేశ్వరయ్య ఒక్కరే ఈ సంస్థలో యావజ్జీవ సభ్యుడుగా ఉన్నారు.

డా॥ టి. సేన్ తమ అధ్యక్షోపన్యాసంలో ఇంజనీర్ పనిచేసేసందర్భాలలో నిరంతరం పదువుతూ ఉండవలసిన అవసరాలను నొక్కి చెప్పారు. కలాకాలో సమకూర్చిందిన విజ్ఞతతో ఈ పనిచేస్తే అవసరాలకు సరిపోదన్నారు. వృత్తిలోఉన్న ఇంజనీర్ ఇచ్ఛేజవరకూ, స్వైరేటుగా పదువుకుని అప్పుడప్పుడు

బొకారో బొల్స్ సమరన

బాషింగ్టన్, మే 19:

భారత్‌లో ప్రభుత్వపు ఉక్కు కర్మాగారానికి అమెరికా సహాయంవల్ల అక్కడ యితర పరిశ్రమలకు ప్రోత్సాహంగా కూడా వుంటుందని భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన శ్రీ చెస్టర్ బొల్స్ నేడు ప్రకటించారు.

బొకారో ఉక్కు కర్మాగారం ప్రారంభానికి అమెరికా సహాయానికి తమ అమోదాన్ని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడి యిటీవల బహిరంగంగా వెల్లడించారు. కాని అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (ఎ. ఐ. డి.) యింకా తుది నిర్ణయం చేయలేదు.

రిపబ్లికన్ సెనేటర్ కీటింగ్‌కు యిచ్చిన యింటర్వ్యూలో, బొకారో ఉక్కు కర్మాగారానికి అమెరికా సహాయం చెయ్యడానికి తమ సుద్దతును శ్రీ బొల్స్ వెల్లడించారు.

శ్రీ బొల్స్ యిలా అన్నారు: (పెట్టుబడిదారీ విధానము సరుకు పూర్తిగా యిష్టము.కాని భారత్‌లాంటి పర్యవసాన దేశాలలో, అవసరమైన పెట్టుబడి ధనమంతా ప్రైవేటు రంగమునుండి పొందలేనటువంటి పరిస్థితులున్నాయి.

ఉదాహరణకుభారత్‌లో ప్రైవేటు రంగము–ప్రైవేటు సంస్థలు ఉక్కుకోసము అల్లాడిపోతున్నాయి. ఆ కంపెనీలకు కావలసిన ఉక్కును సమకూర్చేందుకు ఈ (బొకారో) ఉక్కుకర్మాగారం నిర్మించబడకపోతే, ప్రైవేటురంగములోని చిన్నవన్న మాన్యుఫాక్చరర్లు నిజంగా నిలవజాలరు. ఈ ప్రైవేటుకంపెనీలలో కొన్ని వాటి ఉత్పత్తిస్థోమతలో 50 లేక 70 శాతమువరకే పని చేస్తున్నాయి. ఇందుకు కారణము ఉక్కుకొరతే. గనుక మనము ఈ ఉక్కు కర్మాగారం నిర్మాణానికి సహాయము చేస్తే, భారత్‌లో ప్రైవేటు సంస్థలను పోత్సహించడంలో చాలాసహాయం చేసినట్లుంటుందని తలస్తాను. అంతేగాక భారత్‌లో ప్రైవేటు రంగంలోని పారిశ్రామిక వేత్తలు, ప్రైవేటు కంపెనీల నాయకులలోని చాలామంది ఈ ఉక్కు కర్మాగారాన్ని కోరుతున్నారని మనము వాటిపట్లవు తుంది. భారత్‌లోని పారిశ్రామికవేత్తలు, నాయకులు మనము యీకర్మాగారాన్ని నిర్మిస్తానునిఅశిస్తున్నారు."

బ్రిటిష్ వ్యవసాయమంత్రి శ్రీ క్రిస్టాఫర్ సోక్స్ అన్నారు.

సుంకాల అవరోధాలు తగ్గితే ప్రపంచ వాణిజ్య విస్తరణ

షా వివరణ: కెనెడి తలపెట్టిన చర్యల సమర్థన

జెనీవా, మే 18: అంతర్జాతీయ వాణిజ్య సుంకాల తగ్గింపు విషయమై అమెరికా అధ్యక్షుడు కెనెడి తలపెట్టిన సంప్రతింపులను భారత ప్రభుత్వంలో అతర్జాతీయ వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనుభాయ్ షా నేడు సమర్థించారు. అనేక సంవత్సరాలుగా ఎరుగని కృషి శ్రీ కెనెడి తలపెట్టినారని అందువల్ల సుంకాలలో ప్రధానమైన మార్పులు రావచ్చునని శ్రీ షా పేర్కొన్నారు.

అంతర్జాతీయ వాణిజ్యసుంకాల ఒడంబడిక రాజ్యాల మంత్రుల మహాసభలో ఆయన ప్రసంగిస్తూ ఇటువంటి సంప్రతింపులు సుంకాలు తగ్గించేందుకు సుంకాల అవరోధాలు తొలగించేందుకు దోహదమివ్వగలరని అంతర్జాతీయ వాణిజ్య నిస్తరణ ఈ విధంగానే సాధించబడగలదని అన్నారు.

వాణిజ్య సుంకాల తగ్గింపు చర్చలు ముఖ్యంగా పారిశ్రామికదేశాలకు సంబంధించినవే అయినా అంతగా అభివృద్ధిచెందని దేశాలు కూడా వాటిని ఆసక్తితో పరిశీలించగలవన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు కల్పించే సదుపాయాలకు ప్రతిఫలంగా అభివృద్ధిచెందనదేశాలు కన్సెషన్‌లు యివ్వగలవని ఆశించగలదని కోరారు.

ప్రపంచ వాణిజ్యవిస్తరణను వీలైనంత శీఘ్రంగా సాధించాలంటూ 1964 ప్రారంభంలో ప్రపంచ వాణిజ్యమహాసభ సందర్భంలో తాము కలుసుకొన్నప్పుడు నేటిచర్చలకు ప్రతిబింబంకాగల చర్యలు కానరావాలన్నారు.

పాకిస్తాన్ వాణిజ్యమంత్రి శ్

రాష్ట్రవార్తలు

వెనుకబడిన వర్గాలకు స్థానాల కేటాయింపు

నిష్పత్తి పెంచాలని భీమవరంసభలో విజ్ఞప్తి

భీమవరం, మే 10 : శెట్టి బలిజ, కాపు కులాలను వెనుకబడిన జాతులలో చేర్చినందున వెనుకబడిన తరగతులకు, కేటాయించిన స్థానాలను నూటికి 38 వంతులకు పెంచాలని, ఈ మధ్యన ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభవారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

వెనుకబడిన తరగతుల బాలికలను ఎక్కువగా వైద్య కళాశాలలో చేర్చుకోవాలని తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడిన జాతులవారి పిల్లలకు సగం జీతం సౌకర్యం ప్రవేశపెట్టాలని, వసతి గృహాలకు గ్రాంటులు పెంచాలని, ఉపకార వేతన మొత్తం పెంచాలని, ఎస్. ఎస్. ఎల్. సి. వరకు ఉచిత విద్యా సౌకర్యం విస్తరింపజేయాలని కూడా ఈ సభలో తీర్మానించారు. మాజీ—గీత పనివారు కుటీర పరిశ్రమదారులు, జాంబులు, స్వర్ణకారులు, రజకులకు సంబంధించిన సమస్యలపైన కూడ పెక్కు తీర్మానాలు చేశారు. పెరికె, పురగిరి, క్షత్రియ వగైరాల సమస్యల గురించి హైదరాబాదులోని పెరికె మహాజన సభతో సంప్రదించడానికి నిర్ణయించారు.

మంత్రులు, అధికారులు రాజకీయ నాయకులు వెనుకబడిన జాతులపట్ల సానుభూతితో మెలగాలనిన అభ్యర్థించారు. చైనా దురాక్రమదారులను గెంటివేయడంలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరించగలమన్నారు.

శాసన సభ్యుడు శ్రీ గౌతు లచ్చన్న ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు. కార్యవర్గం ఏర్పాటుకు ఆయనకు అధికార మిచ్చారు.

చిత్తూరుజిల్లాలో సహకార చక్కెర మిల్లు

మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి హామీ

కాళహస్తి, మే 15 : చిత్తూరు జిల్లాలో కాళహస్తి, చంద్రగిరి, పుత్తూరు తాలూకాలకు ఉపయోగపడునట్లుగా సహకార పద్ధతిలో ఒక చక్కెర మిల్లు స్థాపనకు శాయశక్తులా కృషి చేసి, మిల్లు నిర్మాణమునకు తోడ్పడగలనని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి హామీ ఇచ్చారు.

ఇటీవల కాళహస్తి భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ చెన్నపుట్టారెడ్డి ఈ చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణమునకు కృషి చేయుటకుగాను తాలూకాలోని రైతులను సమావేశపరచారు. ఆ సమావేశములో మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి మాట్లాడుతూ, సహకార పద్ధతిలో చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణమునకు రు. 25 లక్షల షేరు ధనము వసూలు చేయాలన్నారు.

అంతకుముందు శ్రీ పుట్టారెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధికి చక్కెర మిల్లు ఎంతో తోడ్పడగలదని, రైతులు ఇందుకు సహకార మివ్వాలని, ఫ్యాక్టరీ నిర్మాణమునకు శ్రీ బలరామిరెడ్డిగారు తమ పలుకుబడి నుపయోగించి కృషి చేయవలసిందిగను కోరారు. 10 వ తేదీన షేరు ధనము వసూలు ప్రారంభించగా రు. 1 వెయ్యి వసూలాయింది. కాళహస్తి తాలూకాలో రు. 8 వేలు షేరు ధనము వసూలు చేయవలయునని శ్రీ చెన్నపుట్టారెడ్డి చెప్పారు. (స్వ. వి.)

ఆంధ్ర విశ్వవిద్యాలయం

రిసర్చ్ డిగ్రీలు

వాల్తేరు, మే 17 : శ్రీ సి. సోమసుందరరావు (బి. ఎ. ఆనర్స్)కు హిస్టరీలో ఎం. ఎ. ఆనర్స్, డిగ్రీ (శ్రీఎం.సి. మద్దులేటిరెడ్డి (ఎం. ఎస్. సి.)కి జియోఫిజిక్స్‌లో పి. హెచ్‌డి. డిగ్రీ, శ్రీ కె. వెంకటసుబ్బారెడ్డి (బి. ఎస్.సి అగ్రికల్చర్)కు 'అగ్రికల్చర్'లో ప్రథమ శ్రేణి ఎం. ఎస్‌సి. డిగ్రీ, శ్రీ జి. మధుసూధనరావు (బి. ఎస్. సి. అగ్రికల్చర్)కు 'అగ్రికల్చర్'లో ప్రథమశ్రేణి ఎం. ఎస్. సి డిగ్రీ, శ్రీటి. అప్పారావు (బి. ఎ. ఆనర్స్)కు 'పొలిటిక్స్'లో ఎం. ఎ. ఆనర్స్ డిగ్రీ, శ్రీ ఎస్. సీతారామరాజు (ఎం. ఎస్‌సి.)కి 'కెమిస్ట్రీలో డి. ఎస్‌సి. డిగ్రీ యిస్తూ సిండికేట్ తీర్మానించినదని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.

వెంకటరత్నం రీసర్చ్ మెడల్

ఆంధ్ర విశ్వవిద్యాలయం పి. హెచ్‌డి. (రీసర్చ్) డిగ్రీ పొందడానికి 1961—62 ఉత్తమమైన థీసిస్ సమర్పించినందుకు డా. టి. వి. సత్యనారాయణకు 1962 వంత్సరానికి శ్రీఆర్. వెంకటరత్నం 'రీసర్ మెడల్' బహూకరించ బడినదని విశ్వవిద్యాలయం డిప్యూటీ రిజిస్ట్రార్ ప్రకటించారు.

గుడివాడ సమితిలో గ్రామిక బ్యాంకులు స్వచ్ఛంద సేవాదళాలు

గుడివాడ, మే 13 : గుడివాడ సమితి ప్రాంతములో గ్రామీణ స్వచ్ఛంద దళపతులకు, అత్యవసర సంఘాల అధ్యక్షుడు శిక్షణ తరగతులు నిర్వహించబడినవి. గ్రామములలో స్వచ్ఛంద సేవా దళాలు మిక్కిలి ఉత్సాహంగా పని చేస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో గ్రామోదయ పథకం ద్వారా బియ్యము సేకరించు పద్ధతి ప్రవేశపెట్టబడినది. కొన్ని రోజుల తరువాత ఆ బియ్యాన్ని అమ్మి, గ్రామిక బ్యాంకు నిధికి జమ కట్టడం జరుగుచున్నది.

ఇప్పటికి గుడివాడ పంచాయతీ సమితిలోని స్వచ్ఛంద సేవా దళములోని స్త్రీ [illegible] 1891 [illegible]

కుష్ఠు రోగులకు పోషక కేంద్రాలు

డా॥ అమ్మన్న పంతులు విజ్ఞప్తి

కాకినాడ, మే 13 : అంతర్జాతీయ రోటరీ అధ్వర్యాన ఇక్కడ జరిగిన ప్రముఖుల సమావేశంలో డా. ఎన్. అమ్మన్న పంతులు కుష్ఠు రోగములకు సంబంధించిన సాంఘిక, ఆర్థికాంశములను గూర్చి ఉపన్యసిస్తూ, కుష్ఠు నిర్మూలనకు కొన్ని మిలియనుల పౌండ్లు విరాళాలుగా యిచ్చినందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ, రెడ్‌క్రాస్ రోటరీ, డేనిష్ మిషన్ వారిని ప్రశంసించారు. కుష్ఠురోగిని తమలో ఒకరుగా ప్రజలు భావించేట్లు కృషి చేయవలసిందిగా వివిధ స్వచ్ఛంద సంస్థలకు డా. పంతులు విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘాల దాతృత్వ సంఘాలు కుష్ఠురోగులకు గృహాల పోషక కేంద్రాలను ప్రారంభించాలని ఉద్బోధించారు.

సోంపేట సత్రం

ఆరోగ్యమంత్రిచే శంకుస్థాపన

శ్రీకాకుళం, మే 15 : భారత్‌లోని చిన్న, పెద్ద పట్టణాలలో ఎక్కువగా సత్రాలు ఏర్పాటు చేయడం అవసరం. అని ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ శివరామప్రసాద్ నిన్న సోంపేటలో సత్రానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "పేద, మధ్య తరగతి ప్రజలు వైద్య సహాయార్థము యాత్రలకు వెళ్లుతూనూ, సాంస్కృతిక కార్యకలాపాలమీద పట్టణాలకు వస్తూ ఉంటారు. అట్టి వారి సౌకర్యార్థం సత్రాలు కట్టించడము చాలా అవసరము. పూర్వీకులు మంచినీళ్ల బావులు, చెరువులు త్రవ్వించేవాళ్లు. దేవాలయాలు కట్టించేవారు. వారివలెనే నేటి పౌరులు కూడా ఇట్టి సత్రాలు నిర్మాణానికి తమ ఆదాయాలనుండి ఉదారంగా విరాళాలు ఇవ్వటము మంచిది.

చిన్నదైన సోంపేట పట్టణంలో ఇంత పెద్ద సత్రాన్ని నిర్మిస్తున్నందుకు, ఈ సత్రానికి శంకుస్థాపన చేసే అవకాశాన్ని కల్పించినందుకు సోంపేట వర్తక సంఘం వారిని అభినందిస్తున్నాను."

శ్రీకాకుళంలో మంత్రిగారు పెద్దాసుపత్రి స్థలాన్ని సందర్శించారు. శ్రీ అంధవరపు తవిటయ్య మంత్రిగారికి విందు చేశారు.

స్వాతి తిరునాళ్ జయంత్యుత్సవం

విజయనగరం, మే 17 : విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాలయందు ఈ నెల 8 వ తేదీని, స్వాతితిరునాల్ మహారాజా నూట ఏబదియవ జయంత్యుత్సవము చాలా వైభవోపేతంగా జరుపబడినది. సభకు నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు. వారు స్వాతి తిరునాల్ మహారాజా గురించి, మరియు రాజులకు కళాపోషణయందు గల ఉత్సాహమును వివరించారు. ప్రధాన ఉపన్యాసకులుగా శ్రీ ద్వారం భావనారాయణరావు స్వాతి తిరునాల్ మహారాజా జీవిత చరిత్రను చాలా చక్కగా వివరించారు. అధ్యాపక వర్గము శ్రీమాన్ సుదర్శనం అప్పలాచార్యులు, ద్వారం దుర్గాప్రసాదరావు, పి. రాజగోపాలరావు, కె. జోగారావు, మందరమ్మగార్లు స్వాతి తిరునాల్ కృతులను గానం చేశారు. పిమ్మట ప్రిన్సిపాల్ శ్రీ ద్వారం భావనారాయణరావు, ద్వారం దుర్గాప్రసాదరావు వైలిన్, వంకాయల నరసింహమూర్తిగారి మృదంగముతో చారుకేశి రాగములో "కృపయాపాలయ" అను కీర్తనను గానము చేశారు. వి. కుమారి శేషుబాయి, స్వరజతిని శ్రీమతి వి. అప్పలరాజు గానము చేయగా నాట్యము చేశారు. శ్రీ కె. వీరభద్రరావు శ్రీ పి. వి. కె. శర్మ మృదంగమును శ్రీ వి. విజయేశ్వరరావు, శ్రీ చాగంటి గంగబాబుగార్లు వాయులీన వాద్య కచేరీ జరిపారు.

పండితులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

శ్రీ పండరీనాథాచార్య ప్రసంగం

హొస్పేట, మే 15 : సంస్కృత సాహిత్యములోను, ధర్మ శాస్త్రములలోను పండితులైన వారిని ప్రభుత్వము వారిగా నిర్లక్ష్యము చేసిందని ప్రఖ్యాత సంస్కృత పండితుడు శ్రీ పండరీనాథాచార్య గల్గలీ అన్నారు.

శంకర జయంతి ఉత్సవ సందర్భంగా ఇటీవల మాట్లాడుతూ, ఆయన ఇంకా ఇలా అన్నారు: పండితుల సంప్రదాయాన్ని విడనాడరాదు. ఇందుకు అనుగుణమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాలి.

శంకరుడు వారు గొప్ప పండితుడు, రచయిత, సంస్కర్త. పండితరాజ జగన్నాథుని కాలము వరకు శంకరులవారి సంప్రదాయము అనుసరించబడినది.

జగన్నాథుడు ఇస్లామ్ మతము పుచ్చుకొని మెక్కాకు వెళ్లి, అక్కడ వివిధములైన కళలు భాషలు నేర్చుకొని, అంతకుముందు భారత్‌లో లేనటువంటి 'జామిట్రి' తదితర కళలను గూర్చి వ్రాశారని, హిందూ ధర్మ శ్రేయస్కరపూర్వకంగా తలదంతులైన కృషి చేశారని ఇందుకు ఆయన తనదైన్యుక్తికతనే త్యాగము చేశారని పండితుల అభిప్రాయము. మెక్కాలో ఆయన విస్మృతి పాలయినట్లు గాంచారు. గయలో విస్మృతిపాలయినట్లు నొకదానిని గాంచారు. ఈ విషయమై పండితులు మరింత పరిశోధనలు [illegible]

కరువుబాధితుల సహాయార్థం లండన్‌లోని మెర్సీయర్స్ హాలులో ఏర్పాటుచేసిన విందు సమావేశానికి హాజరైన భారత హైకమీషనర్ శ్రీ ఎం సి. చాగ్లా ఢిల్లీనుంచి వచ్చిన కుమారి జగ్గియనుంచి ఆనాటి కార్యక్రమ కరపత్రం తొలుకొని, వారిని కుశలప్రశ్నలు అడిగారు —యు. పి. ఐ]

సరిహద్దు గ్రామంపై పాక్ బందిపోట్లదాడి

ఐదు దుకాణాల దోపిడి

బికనేర్, మే 18; రాజస్థాన్ జిల్లాలోని రామ్‌గర్ పోలీసుస్టేషన్ అధికారంక్రింద ఉన్న సాధన అనే ఒకసరిహద్దు గ్రామం మీద ఈ 14-15 తేదీ రాత్రి సుమారు 16 మందిసాయుధ దిపోటు దొంగలు దాడిచేశారని ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది.

దుండగుల అచూకీ ఇంకా తెలియకపోయినా వారు పాకిస్థాన్‌నుంచి ఒంటెలమీద బయలుదేరి భారత్ భూభాగంలో ప్రవేశించారనీ గ్రామంలో దోపిడీ జరపిన అనంతరం తిరిగి సరిహద్దు దాటి వెళ్లిపోయారనీ కూడా తెలిసివచ్చింది.

ఉభయదేశాలలో ఏ దేశానికి చెందిన దొంగలైనా సరే పట్టుకునేందుకు రాజస్థాన్, పాకిస్థాన్ సరిహద్దు పోలీసులు గతవారంలో సమిష్టి సర్వలు ప్రారంభించిన తదనంతర భారత సరిహద్దు గ్రామంలో జరిగిన మొదటి దొంగతనం ఇదే.

బందిపోటు దొంగలు గ్రామంలో ప్రవేశించి ఒక స్వర్ణకారుని దుకాణంలో సహా ఐదు దుకాణాలు, హరిజనులకు చెందిన రూడు ఇళ్లు దోచుకున్నారు. నాలుగు ఒంటెలను తోలుకుపోయారు:

బికనేర్ డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జసంత్ సింగ్ ఆ గ్రామానికి బయలుదేరి వెళ్లారు.

యన్. సి. సి. విస్తరణ పథకాలు

విశ్వవిద్యాలయాలకు దేశ్‌ముఖ్ సలహా

హైదరాబాద్, మే 19: యన్. సి. సి. ద్వారా దేశరక్షణ బలము అధికము కాగలదని ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ సి. డి దేశ్‌ముఖ్ నేడు ఇక్కడ చెప్పారు. దేశములోని విశ్వవిద్యాలయాలు యన్. సి. సి. విస్తరణ పథకమును శ్రద్ధగా అమలు జరుపగలరని శలహా ఇచ్చారు.

అండర్ ఆఫీసరు, సార్జంటు మేజరు అధ్యాపక శిక్షణ పొందుతున్న వారి సమావేశములో శ్రీ దేశ్‌ముఖ్ పై సలహా ఇచ్చారు.

మక్కా యాత్రికుల పరలోక యాత్ర

అమ్మాన్, మే 19 : అమ్మాన్, జెరూసలం మధ్య మార్గంలో నిన్నరాత్రి ఒక బస్సు తల్లకిందులు కావటంతో అందులో ప్రయాణం చేస్తున్న 11 మంది ముస్లిం యాత్రికులు మరణించారు. 22 మంది గాయపడ్డారు. వీరు ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్ నుండి వచ్చినవారు. మహ్మద్ సమాధిని సందర్శించి వారు మక్కా నుండి తిరిగివస్తూ వుండగా ఈ ప్రమాదం సంభవించింది.

బస్సు ప్రమాదంలో 20 మందికి గాయాలు

కాలికట్, మే 16 : బాలుసరిమంది కాలికట్‌కు వస్తున్న బస్సుకు నిన్న కూనూరుసమీపంలో ప్రమాదం జరిగినదని సమాచారం. ఇద్దరితో సహా మొత్తం 20 మంది గాయపడ్డారు. బస్సు రోడ్డుపక్కనేవున్న చెట్టుపొదలో పడిపోవటంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయ[illegible]

హైస్కూలుస్థాయివరకైనా వ్యవసాయం బోధించాలి

కేందమంత్రి రాంసుభాగ్‌సింగ్ సూచన

వంత్‌నగర్ (యు పి), మే 19. దేశంలో కనీసం హైస్కూలు స్థాయివరకైనా విద్యార్థులకు ఏదో ఒక విధంగా వ్యవసాయాన్ని గూర్చి బోధించాలి అని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డా॥ రామ్‌సుభాగ్‌సింగ్ సూచించారు.

ఉత్తరప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మొదటిబట్చు పట్టభద్రు లుద్దేశించి మాట్లాడుతూ డా॥ రామ్‌సుభాగ్‌సింగ్ ఇంకా ఇలా అన్నారు: "మన పాఠశాలల్లోనే ఏదో ఒక విధంగా వ్యవసాయాన్ని గురించి బోధించాలి. వ్యవసాయంలో ఉన్నతవిద్య చదువుకోదలచిన వారికికూడా, పాఠ్యపుస్తకాల ద్వారా ఏదో కొంత వ్యవసాయ పరిజ్ఞానము కల్గించాలి. వ్యవసాయము గూర్చి బోధించడము గ్రామీణులకు మాత్రమే ప్రయోజనకరమనీ, రిట్టణవాసులకు దానితో అవసరము లేదని అనుకోవడము పొరపాటు. కాయగూరలు, పండ్లు ఫలాలు పండించడము, మొక్కలు పెంచటము పట్టణవాసులందరికు తెలుసుకోకుండా వుండవలెనో కారణము కన్పించడము లేదు. పరిశోధన విషయంలో తృప్తికరమైన అభివృద్ధిని సాధించాము. కాని పరిశోధకులకీ, వ్యవసాయదారులకీ మధ్య గల అంతరము న్నది. వ్యవసాయం అభివృద్ధి విషయంలో ప్రతిదశలో, మనస్తత్వాలు మనస్సుల్లో నాటుకుపోయిన ప్రాచీన సంప్రదాయాలను ఎదుర్కోవలసి వున్నదనే విషయాన్ని మనము మరువరాదు.

దేశం ఆర్థికంగా వెనుకబడి వుండటానికి కారణము పంట పుత్పత్తి చాలా తక్కువగా వుండటము. శాస్త్రసహాయాన్ని వినియోగించుకొని తమకోసాలన్నీ పెంపొందించుకునేందుకు సామాన్య రైతులను వ్యవసాయ శాస్త్రజ్ఞులు ప్రోత్సహించాలి.

విద్యాసంస్థలకు ఫైనాన్స్ కార్పొరేషన్

మైసూరు ప్రభుత్వ సంకల్పం

(స్వకీయ విలేఖరి)

బెంగళూరు, మే 16 : మైసూరు ప్రభుత్వం, రాష్ట్రంలోని విద్యాసంస్థలకు సహాయంచేసే నిమిత్తం ఫైనాన్సు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయదలచిందని మైసూరు విద్యాశాఖమంత్రి శ్రీ కాంతి విస్వ ఇక్కడ చెప్పారు. విద్యాసంస్థలకు సహాయంగా ఋణాలు ఇచ్చేందుకుగాను కేటాయించిన మొత్తము రు 25 లక్షలను మైసూరు ప్రభుత్వము యీ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో పెట్టుబడిచేస్తుంది.

అన్నిస్థాయిల్లో ఒకేరకం విధానం అవసరం

అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 18 :

దేశమంతటా అన్నిస్థాయిలలో ఒకేవిధమైన విద్యావిధానము, విద్యాప్రమాణముండాలని అఖిలభారత సెకండరీ టీచర్ల సమాఖ్య కార్యవర్గము కోరింది.

ఈ కార్యవర్గ సమావేశము నిన్న యిక్కడ జరిగింది. భారత ఐక్యత. జాతీయ సమైక్యతలను మాధ్యమిక విద్యాస్థాయిలో అన్నిస్థాయిల ఒకేవిధమైన పరిస్థితులనేర్పరచటంవల్ల సాధించవచ్చునని, ఇందుకుగాను విశ్వవిద్యాలయ విరాళాలసంఘం మాదిరిగానే మాధ్యమిక విద్యా విరాళాలసంఘం మాదిరిగనే మాధ్యమిక విద్యావిరాళాల సంఘాన్ని ఏర్పాటుచేయాలని సెకండరీ టీచర్ల సమాఖ్య సూచించింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. రాయ్ పత్రికావిలేకరులకు తెల్పారు. మాధ్యమిక విద్యావిషయము పూర్తిగా రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించినదిగనుక సెకండరీ ఎడ్యుకేషన్ గ్రాంట్స్ కమీషన్‌ను ఏర్పాటుచేయడంలో రాజ్యాంగసంబంధమైన చిక్కులు వున్నాయని, అయినా యీ విషయంలో ప్రభుత్వము సాధ్యమైనంతా చేసేందుకు ప్రయత్నిస్తుందని కేంద్రవిద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కృపాల్‌పై సమాఖ్య ప్రతినిధి ఏర్పానికి హామీ యిచ్చారు. త్రివిధప్రయోజన పథకం (ప్రెసిడెంట్‌సంక్షు, ఇన్సూరెన్సు, పెన్షన్) ను 4 రాష్ట్రాలు అమలు జరిపాయని యీవిధకాన్నీ, అమలు జరుపవలసిదిగా కేంద్రం యితర రాష్ట్రాలకుకూడా వ్రాసిందని, టీచర్లకు పదవీ పరమణ వయస్సు జనానికి 4 వ ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యమివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శ్రీ కృపాల్ చెప్పారు.

సెకండరీ టీచర్ల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రాయ్ పత్రికా వారితో యిలా అన్నారు. అక్టోబర్ 24 నాటికి త్రివిధ ప్రయోజన పథకం అమలు జరుపడకపోతే అమలు జరుపబడేట్లుమాచే మార్గాలనుగూర్చి సమాఖ్య ఆలోచిస్తుంది. పాఠ్యపుస్తకాల, డ్రాయింగ్ వస్తువులు కొనుక్కోలేని 60 శాతమునుంది విద్యార్థులకు డబ్బు కేటాయించాలి. స్కూల్లో చదువుకునే వ్యవధిని (గంటను) పెంచటంతోబాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయ విద్యార్థి సంబంధాలు మెరుగుపరచాలి. ఉపాధ్యాయులకు సర్వసుభద్రత వుండాలి. వారి బాధ్యతకు తగినట్టుగా వేతనాలు సర్వీసు నిబంధనలు వుండాలి.

సెకండరీ వుపాధ్యాయుల సమాఖ్య ప్రతినిధివర్గంవారు సెకండరీ ఎడ్యుకేషన్ సెంట్రల్‌బోర్డు ఛైర్మన్‌నికూడా కలుసుకున్నారు. విద్యా పద్ధతులో విధింపు కోతను ప్రవేశపెట్టకోవాలని కోరారు.

ఋణము పొందండి

రు. 250నుండి10000 వరకు పెండ్లి,వ్యాపారం, ఇళ్లు, కారు, స్కూటర్ వగైరాలు సొంతపూచీపై సులభ నెలవాయిదాల్లో తేలికగా చెల్లించు షరతుపై పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. నేడే ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. Kuber Finance (P) Ltd., (K-44) AMRITSAR-5.

Raju
Quality KEY CHAINS
DURABLE & DEPENDABLE
Made on German machine as good as Imported
THARUMAL LEKHRAJ
33-MIRCHI GULLI, BOMBAY-3
Trade Inquiries:

ఎంత చోటుగోరినా ఆరోగ్యకరం!
లైఫ్ బాయ్‌తో స్నానంవల్ల అది మెల్లమీ సొమ్మే!
లైఫ్ బాయ్ వల్ల మురికిలోగల క్రిమంతా తరిగిపోయును. లైఫ్ బాయ్ వల్ల-కుటుంబమంతలో అందరి తీరిగా ఆరోగ్యవంతం!

ఎక్కడ
లైఫ్‌బాయ్ ఉన్నదో
అక్కడ ఆరోగ్యము ఉన్నది

L.39-83.TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

"ఖటావ్ ప్రింటు వస్త్రాలలో ప్రతి మీటరు మీద ఖటావ్ మిల్సు అంచు గుర్తులను గమనించండి"

ఖటావ్ వాయిల్స్

పండుగ రోజులకు, సెలవు రోజులకు...

ఏ సమయమందైనను ఖటావ్ బట్టలలో మీరు చాల రమ్యంగా కనబడతారు. అరుదైన ఉపయోగమునకు పేరుగాంచిన సాధారణ ఖటావ్‌లోని సాల్వర్ కమీస్‌లను, ప్రింటెడ్ కాటన్‌లనుధరించండి. మామూలు సందర్భాల్లో ఖటావ్ వాయిల్స్ చీరెలతో సొగసుగ కనబడండి.

కుడివైపు: అకర్షణీయమైన కమీస్ అందమైన నీలి రంగు మీద తెల్లగడ్డా, నలుపు రంగులలో ప్రింటు చేయబడినది. గాఢమైన నీలి రంగు శాల్వర్, పలుచని నీలి దుప్పట దీని సౌందర్యాన్ని పెంపొందిస్తుంది.

పైన: వాన్‌డైక్ బ్రౌన్ రంగులో, పలుచని ఆలివ్ మరియు విస్మయంగొలుపు పువ్వుల మోటిఫ్ బార్డరు మరియు పల్లావ్ గల ఉజ్వల ఖటావ్ చీర.

* దేశరక్షణకు బంగారమివ్వండి

ది ఖటావ్ మకాంజి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్

హెడ్‌ఆఫీసు: లక్ష్మి బిల్డింగ్, బల్లార్డ్ స్టేట్, బొంబాయి-1. మిల్స్: హెన్రీ రోడ్, వెర్లి, బొంబాయి-27.
టోకు అమ్మకపు దుకాణం: గోవిందచాక్, మురిజేరి సూరెట్, బొంబాయి 2. చిల్లర దుకాణము: 216, నేతాజి సుభాస్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు.

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press.